



ఏపీఎల్ ప్రారంభ వేడుకల్లో ఆకట్టుకున్న ప్రగ్యా జైస్వాల్ డ్యాన్స్



ప్రత్యేక అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు



ఏపీఎల్ కప్‌తో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, సినీ నటుడు వెంకటేశ్



రాహుల్, భరత్ బ్యాటింగ్

ఏపీఎల్ సందడి

- పీఎం పాలెం స్టేడియంలో సీజన్-4 టోర్నీ ఘనంగా ప్రారంభం
- ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, సినీ నటుడు వెంకటేశ్ హాజరు

విశాఖపట్నం స్పోర్ట్సు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని పీఎం పాలెంలో గల ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో శుక్రవారం సాయంత్రం ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్-4 టోర్నీ అట్టహాసంగా ప్రారంభమైంది. కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రముఖ సినీ నటుడు విక్టరీ వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇరువురూ కలిసి తొలి మ్యాచ్‌లో తలపడుతున్న అమరావతి రాయల్స్, కాకినాడ కింగ్స్ జట్ల ఆటగాళ్లను పరిచయం చేసుకుని అభినందించారు. ప్రారంభ కార్యక్రమంలో సినీ నటి ప్రగ్యా జైస్వాల్ డ్యాన్స్ ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది.

శ్రీ కనకమహాలక్ష్మికి శ్రావణ పూజలు

మహారాణిపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్‌లోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మూడో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 85 మంది మహిళలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేయించారు. తొలుత అర్చకులు అమ్మవారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు జరిపారు. అనంతరం స్వర్ణాభరణాలతో అలంకరించారు. ఆ తరువాత భక్తులకు దర్శనాలు కల్పించారు. ఈవో శోభారాణి, అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.

రక్షానుబంధన్..

- అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమకు ప్రతిరూపం



నేడు రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక కథనం -8లో

విశాఖ-భోగాపురం మధ్య 4 థీమ్ టౌన్‌షిప్‌లు

- భీమిలి సమీపాన కొత్తవలస, ఆనందపురం మండలం శొంఠ్యాం ప్రాంతాల ఎంపిక
- ప్రాథమికంగా ఐటీ అండ్ ఇన్నోవేషన్, హెల్త్ అండ్ వెల్‌నెస్, నాలెడ్జ్ అండ్ ఎడ్యుకేషన్, టూరిజం అండ్ కల్చర్, లాజిస్టిక్స్ అండ్ ట్రేడ్ వంటి రంగాలు గుర్తింపు
- నివాసాలు, రిసార్ట్స్, గోల్ఫ్ కోర్సులు ఏర్పాటు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) కొత్తగా ప్రత్యేక థీమ్‌తో టౌన్‌షిప్‌లు అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఫ్లోరిడా మోడల్‌లో తూర్పు తీరాన విశాఖపట్నాన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వ సూచన మేరకు కొత్త ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. విశాఖ నుంచి భోగాపురం మధ్య నాలుగు ప్రాంతాల్లో ఈ థీమ్ టౌన్‌షిప్‌లు ఏర్పాటుచేస్తారు. అందులో ఒకటి భీమిలి మండలం కొత్తవలస వద్ద మరొకటి ఆనందపురం మండలంలోని శొంఠ్యాం ప్రాంతంలో రానున్నాయి. మరో రెండు ప్రాంతాలను గుర్తించాల్సి ఉంది.



థీమ్ టౌన్‌షిప్ నమూనా

వివిధ రంగాల అభివృద్ధే ధ్యేయంగా

విశాఖను 'బే సిటీ మియామీ'గా అభివృద్ధి చేయాలని ఈ ప్రాజెక్టును చేపట్టారు. ప్రతి టౌన్‌షిప్‌కు ప్రత్యేకమైన థీమ్ ఉంటుంది. ఐటీ అండ్ ఇన్నోవేషన్, హెల్త్ అండ్ వెల్‌నెస్, నాలెడ్జ్ అండ్ ఎడ్యుకేషన్, టూరిజం అండ్ కల్చర్, లాజిస్టిక్స్ అండ్ ట్రేడ్, ఎకో రీసైలెన్స్ వంటి రంగాలను ప్రాథమికంగా గుర్తించారు. ఒక్కో టౌన్‌షిప్ ఒక్కో రంగానికి ప్రత్యేకించి అభివృద్ధి చేస్తారు. మాస్టర్ ప్లాన్ రూపొందించి లేఅవుట్లు వేయడమే కాకుండా ఆయా పరిశ్రమలు రావడానికి, పెట్టుబడుల ఆకర్షణకు అవసరమైన మౌలిక వసతులు సమకూరుస్తారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని ఏర్పాటుచేసి ఉపాధి అవకాశాల కేంద్రాలుగా వాటిని తయారుచేస్తారు. ఇక్కడ సముద్రతీరం, పర్యాటక అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉండడంతో గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీని ఓ స్థాయికి తీసుకువెళ్లే లక్ష్యంతో వీటిని ప్లాన్ చేశారు. వీటిలో భాగంగా రెసిడెన్షియల్ కాలనీలు, కన్వెన్షన్ సెంటర్లు, రిసార్ట్స్, థీమ్ పార్కులు, గోల్ఫ్ కోర్సులు వంటివి ... మిగతా 6వ పేజీలో

స్టాండింగ్ కమిటీలో ఒక స్థానం కోల్పోవడంపై లోకేశ్ సీరియస్

- పార్టీ నేతలతో వీడియో కాన్ఫరెన్స్
- ఒక్క సీటే గదా అని... వదిలేస్తే ఎలాగంటూ అసంతృప్తి
- కూటమి పార్టీలు, నేతల మధ్య సమన్వయ లోపాన్ని బహిర్గతం చేసిందంటూ వ్యాఖ్య
- నివేదిక ఇవ్వాలంటూ ఆదేశం

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఒక స్థానాన్ని కోల్పోవడాన్ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా పరిగణించారు. పోయింది ఒక్క సీటే అయినా గెలిచేందుకు ఉన్న అవకాశాలను ఎందుకు జారవిడుచుకున్నారంటూ నగర నేతలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విశాఖ జిల్లాకు చెందిన కీలక నేతలతో ఆయన గురువారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అమరావతి వర్గాల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.



ఈనెల ఆరో తేదీన నిర్వహించిన జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పది స్థానాలకు కూటమి తొమ్మిది గెలుచుకుంది. మరొక స్థానాన్ని వైసీపీ దక్కించుకుంది. కూటమి అభ్యర్థి ఓటమికి గల కారణాలపై తొలుత పార్టీ కార్యాలయం నుంచి ఆరా తీశారు. అనంతరం నగరానికి చెందిన కొందరు నేతలతో గురువారం సాయంత్రం లోకేశ్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పదికి పది స్థానాలు గెలుచుకున్నామని, ఆ తరువాత మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు కూడా దక్కించుకున్నామని గుర్తుచేశారు. అటువంటిది ఇప్పుడు స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కేవలం ఒక ఓటు తేడాతో సీటును కోల్పోవడం కూటమి పార్టీలు, నాయకుల మధ్య సమన్వయ లోపాన్ని తేటతెల్లం చేస్తుందని అసంతృప్తి వ్యక్తంచేశారు. ఒక సీటు అని వదిలేస్తే ఎలా అని ప్రశ్నించారు. దీనికి ఒకరిద్దరు నేతలు బదులిస్తూ.. స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ... మిగతా 6వ పేజీలో

నేడు సీఎం పాడేరు రాక

- ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అడవి బిడ్డలతో మమేకం



పాడేరు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అడవి బిడ్డలతో మమేకం అయ్యేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం పాడేరు రానున్నారు. ఉదయం గన్నవరం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10 గంటలకు లగిశపల్లిలోని హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో బయలుదేరి 10.25 గంటలకు వంజంగి గ్రామానికి వెళతారు. అక్కడ 11.40 గంటల వరకు గిరిజన సంప్రదాయాలు, పండగలపై గిరిజనులతో, కాఫీ తోటల్లో రైతులతో ముచ్చటిస్తారు. ఆ తరువాత ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1.05 గంటల వరకు ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రసంగిస్తారు. పలు అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం లగిశపల్లికి సమీపంలో కూటమి నేతలు, కార్యకర్తలతో 2.20 గంటల వరకు సమావేశమవుతారు. అనంతరం హెలీకాప్టర్‌లో గన్నవరం బయలుదేరి వెళతారు.

పెద్దాస్పత్రి పరువు పాయె...

'సృష్టి' ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ఇద్దరు వైద్యుల అరెస్టు

- కాసుల కక్కుర్తితో అడ్డగోలు వ్యవహారాలకు అండదండలు
- ఆస్పత్రిలో ఉండాల్సిన సమయంలో ప్రైవేటు ఆస్పత్రులకు పలువురు డాక్టర్లు
- ఇక్కడ డ్యూటీ జూనియర్‌లకు అప్పగింత
- ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో ఇష్టారాజ్యం
- రోగులకు సక్రమంగా అందని సేవలు



విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర పెద్దాస్పత్రిగా పేరుగాంచిన కేజీహెచ్‌లోని వైద్యులు కొందరు కాసులకు కక్కుర్తిపడుతూ అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడుతున్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఆస్పత్రి పరువును బజారుకీడుస్తున్నారు. తాజాగా రెండు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'సృష్టి' ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ఆస్పత్రికి చెందిన ఇద్దరు సీనియర్ వైద్యులు అరెస్టు కావడం నగరంలో చర్చనీయాంశమైంది. కేజీహెచ్ వైద్యులు ప్రైవేటు ఆస్పత్రులు, క్లినిక్‌లలో సేవలు అందించడంపై ఎప్పటినుంచో విమర్శలు ఉన్నాయి. అయితే, ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న విషయం సృష్టి వ్యవహారంతోనే వెలుగులోకి వచ్చింది.

సృష్టిలో కీలక పాత్రదారులు..?

'సృష్టి' ఫెర్టిలిటీ, సరోగసీ పేరుతో అనేక అక్రమాలకు పాల్పడినట్టు పోలీసులు విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో పాలుపంచుకున్నారనే అభియోగంపై కేజీహెచ్ అనస్థీషియా విభాగాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ వాసుపల్లి రవి, గైనకాలజీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉషాదేవి, కొన్నాళ్ల కిందట వరకూ కేజీహెచ్‌లో పనిచేసి శ్రీకాకుళం జిల్లాకు వెళ్లిన పీడియాట్రిక్ వైద్యురాలు డాక్టర్ విద్యుల్లతను పోలీసులు రెండు రోజుల కిందట ... మిగతా 8వ పేజీలో

పేలుడుపై దర్యాప్తు

- ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఫోరెన్సిక్ సైన్స్, క్లూస్ టీమ్‌లు
- పేలుడుకు సిలిండర్లు కారణం కాదని నిర్ధారణ

మహారాణిపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఫిషింగ్ హార్బర్ సమీపంలోని బుక్కావారి వీధిలో గురువారం సాయంత్రం సంభవించిన పేలుడు ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం పోలీస్ విభాగానికి చెందిన బాంబ్ స్క్వాడ్, రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ విభాగం, క్లూస్ టీమ్ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పేలుడుకు సంబంధించి వివిధ శకలాలను, మట్టిని సేకరించారు. పేలింది గ్యాస్ సిలిండర్ కాదని అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఒక తెల్లని ఇనుప డబ్బా వంటి వస్తువు తన వద్దకు రావడంతో స్క్రాప్ షాపు యజమాని రంగారావు దానిని ఓపెన్ చేయాల్సిందిగా కోరుతూ పక్కనున్న వెల్డింగ్ షాపు యజమాని గణేష్‌కుమార్‌కు ఇచ్చారు. దానిని తెరిచే



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న వివిధ విభాగాలకు చెందిన క్లూస్ టీమ్

క్రమంలోనే భారీ పేలుడు సంభవించినట్టు తెలిసింది. వెల్డింగ్ షాపులో ఉన్న గ్యాస్, ఆక్సిజన్ సిలిండర్లు యథావిధిగా ఉన్నట్టు గుర్తించారు. మొత్తం వివరాలను సేకరించి తమతో తీసుకువెళ్లారు.

ఇదిలావుండగా గణేష్, ... మిగతా 6వ పేజీలో

సంక్షేమ హాస్టళ్లకు ర్యాంకులు

మెరుగైన ఫలితాల సాధనకు ప్రభుత్వ యత్నం

- ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు
- ఆరు అంశాల్లో పనితీరును పరిగణనలోకి తీసుకుని ర్యాంకుల కేటాయింపు
- సాంఘిక సంక్షేమ, బీసీ, గిరిజన సంక్షేమ వసతి గృహాలకు వర్తింపు
- పిల్లలకు రాయడం, చదవడం, లెక్కలు నేర్పించేందుకు వలంటీర్ల నియామకం

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాల మధ్య పోటీతత్వాన్ని పెంచి మెరుగైన ఫలితాలను సాధించే దిశగా ప్రభుత్వం



చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే వసతి గృహాల పనితీరును బట్టి ర్యాంకులు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ విధానాన్ని అమలుచేసి, వచ్చే ఏడాది ర్యాంకులను ప్రకటించనున్నది. ఇందుకోసం ప్రత్యేకంగా ఆరు పారామీటర్స్‌ను విడుదల చేసింది. జిల్లాలోని సాంఘిక, బీసీ సంక్షేమ వసతి గృహాలకు చెందిన అధికారులకు ఈ సమాచారాన్ని అందించింది.

ప్రభుత్వం సూచించిన ఆరు అంశాలకు వంద మార్కులను కేటాయించింది. అకడమిక్ పెర్‌ఫార్మెన్స్‌కు 40 మార్కులు (ఇందులో హాస్టల్‌లో ఉన్న విద్యార్థులందరి ప్రగతికి 20 మార్కులు, అద్భుతమైన ఫలితాల సాధనకు మరో 20 మార్కులు) ఉంటాయి. అలాగే, విద్యార్థుల హాజరు, రిటెన్షన్‌కు ఐదు చొప్పున పది మార్కులను కేటాయించారు. అలాగే, మెనూ అమలుకు పది మార్కులను కేటాయించారు. ఇందులో మెనూ ప్రదర్శనకు రెండు, అమలుకు ఎనిమిది మార్కులు ఉంటాయి. హాస్టల్‌లో అనుకోని విధంగా ఏవైనా ఘటనలు జరిగి విద్యార్థులు ఇబ్బందిపడితే వాటికి స్పందించడం, ఉన్నతాధికారులకు తక్షణమే సమాచారాన్ని ఇవ్వడానికి మరో ఐదు మార్కులను కేటాయించారు. పరిశుభ్రత, పచ్చదనం, శానిటేషన్ నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనకు మరో ఐదు మార్కులను కేటాయించారు. అదేవిధంగా ఆరో కేటగిరీలో తప్పక నిర్వహించాల్సిన అంశాలుగా పేర్కొంటూ 30 మార్కులు కేటాయించారు. ఇందులో ... మిగతా 6వ పేజీలో


తగరపువలస వద్ద సర్వీసు రోడ్డులో బారులు తీరిన వాహనాలు

సర్వీసు రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు

తగరపువలస, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : తగరపువలస పరిధిలోని జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్లలో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వెల్లంకి, పెద్దిపాలెం, సంగివలస వంతెనల పక్క నుంచి సర్వీసు రోడ్లపైకి వాహనాలను మళ్లించారు. సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ఎక్కడా హైవే మీదకు వెళ్లడానికి మార్గం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంది. రెండు వాహనాలు వెళ్లడానికి కూడా అవకాశం లేదు. విజయనగరం. శ్రీకాకుళం వెళ్లే మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు, ఆర్డనరీ బస్సులతో పాటు ఆటోలు, బైక్‌లు ఈ రోడ్లపై ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోంది. అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విద్యుత్ మీటర్ల సొమ్ము చెల్లించేనా..?

డిపాజిట్ నగదు కోసం జూట్ కార్మికుల ఎదురుచూపు

తగరపువలస, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : చిట్టివలస జూట్‌మిల్లు కార్మికులు క్వార్టర్లకు విద్యుత్ మీటర్ల కోసం చెల్లించిన సొమ్ము కోసం ఎదురుచూస్తున్నారు. మిల్లు యాజమాన్యం కార్మిక శాఖాధికారుల సమక్షంలో గతనెల జరిగిన ఒప్పందంలో మీటర్ల సొమ్ము కార్మికులకు చెల్లిస్తామని అంగీకరించింది. కానీ అందుకు సంబంధించిన వివరాలు లేకపోవడంతో డబ్బులు చెల్లిస్తారా లేదా అన్నది తెలియడం లేదు. యాజమాన్యం కార్మికులకు మిల్లు సమీపంలో 620 క్వార్టర్లు నిర్మించింది. మిల్లు మూతపడే సమయానికి (2009లో) వాటిలో 121 శిథిలమై నివాసానికి యోగ్యంగా లేవు. మిగిలిన వాటిలో నివాసం ఉంటున్న వారు మీటర్లు వేసుకోవడానికి రూ.1000 చొప్పున యాజమాన్యానికి డిపాజిట్ చెల్లించారు. క్వార్టర్లకు విద్యుద్దీకరణ జరిగిన తరువాత మిల్లు మూతపడడంతో వాటిలో ఉంటున్న చాలామంది ఇళ్లు ఖాళీ చేశారు.మిగిలిన వారు తాము కట్టిన డిపాజిట్ సొమ్ము చెల్లించాలని కోరుతున్నారు. అటువంటి వారు 110 మంది ఉండగా వారంతా గత నెల 20న దరఖాస్తులు అందించారు. మీటర్ల కోసం డిపాజిట్ చెల్లించినట్టు వారి వద్ద రశీదులు లేకపోవడంతో ఏ ప్రాతిపదికన ఎవరికి డిపాజిట్లు సొమ్ము చెల్లిస్తారన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది.

పెండింగ్‌లో వితంతు పింఛన్ల దరఖాస్తులు

భీమునిపట్నం (రూరల్), ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : భీమిలి జోన్ పరిధిలోని నాలుగు వార్డుల్లో 64 వితంతు పింఛన్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మూడేళ్ల నుంచి ఈ దరఖాస్తులను పరిశీలనలోనే ఉంచారు. నాలుగు వార్డుల నుంచి 282 దరఖాస్తులు రాగా రూరల్ మండలానికి చెందిన 64 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారు. వీటి గురించి మండల అధికారులను అడిగితే ఉన్నతాధికారులకు పంపించామని, అక్కడే పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారు.

వర్టికల్ గార్డెన్స్‌తో ప్రమాదాలు


సాగర్‌నగర్ కల్వర్టుపై పడిన వర్టికల్ గార్డెన్

సాగర్‌నగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : బీచ్ రోడ్డులో సాగర్‌నగర్ కల్వర్టుతో పాటు పలుచోట్ల ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన వర్టికల్ గార్డెన్స్‌తో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ నగర పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు డ్రైనేజీలు కనిపించకుండా లక్షలాది రూపాయలు వెచ్చించి వివిధ ప్రాంతాల్లో కల్వర్టులపై వర్టికల్ గార్డెన్స్ ఏర్పాటు చేసి, వాటిలో పచ్చదనాన్ని పెంపొందించారు. వర్టికల్ గార్డెన్స్ ఇనుముతో తయారు చేసినవి కావడంతో సముద్ర గాలులకు త్వరగా పాడై రోడ్డుపై పడిపోతున్నాయి. ఇప్పటికి చాలాసార్లు తుప్పు పట్టి నేలరాలడం, వాటిని జీవీఎంసీ అర్బికల్చర్ విభాగం సిబ్బంది సరిచేయడం జరిగింది. అత్యంత బరువైన వర్టికల్ గార్డెన్స్ రోడ్డులో ప్రయాణించే వారిపై పడితే పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

వినాయక ఉత్సవాలకు పందిరి రాట

విశాలాక్షినగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 9వ వార్డులోని రెవెన్యూ కాలనీ కూడలిలో ఉత్తమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు శుక్రవారం పందిరి రాట వేశారు. ఈ కార్యక్రమంలో విశాలాక్షినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి, ఉత్తమ్ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యులు భీమారావు, సాయి నితిన్, శ్రీహరి, శివ ప్రసాద్, రాజా, సాయి పాల్గొన్నారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి నగరంలోని చినవాల్తేర్ ప్రాంతానికి చెందిన పివి మనవలయ్య రూ. లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్ రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షణాధికారి పాలూరి నరసింగరావుకు శుక్ర వారం ఆయన అందజేశారు. ఆలయ ఆచారం ప్రకారం దాతకు అధికారులు అంతరాలయ దర్శనం కల్పించి, వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

అప్పన్నకు వైభవంగా నిత్య కల్యాణం



సింహాచలం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరలుతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం కల్యాణ క్రతువు జరిపారు.


సింహాచలంలో మహాలక్ష్మి అమ్మవారు


తిరువీధి ఉత్సవంలో పాల్గొన్న ఈఓ త్రినాథరావు, తదితరులు

ఆలయాలకు శ్రావణ శోభ

- భక్తులతో కిటకిట
- తెల్లవారుజాము నుంచే బారులు

మధురవాడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసం మూడో శుక్రవారం సందర్భంగా నియోజకవర్గంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. మధురవాడలోని మానం ఆంజనేయ నగర్‌లో ఉన్న లలిత త్రిపుర సుందరీదేవి సమేత మహాకామేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని మహిళలు పసుపు కుంకుమతో పూజించారు. స్వతంత్రనగర్ కాలనీలో లక్ష్మీదేవి చెట్టు వద్ద సామూహిక కుంకుమ పూజలు జరిపారు. నగరంపాలెం రోడ్డులో ఉన్న వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ పూజలు, అభిషేకాలు నిర్వహించారు.


భీమిలిలో పసుపు కొమ్ములతో అలంకరణలో కన్యకా పరమేశ్వరి

మహాలక్ష్మికి లక్ష కుంకుమార్చన

సింహచలం : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో శ్రీమహాలక్ష్మికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు.సుప్రభాతాది ప్రభాతారాధనలు ముగిసిన తరువాత సువర్ణ అమ్మవారు, చతుర్భుజి తాయార్ అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ బేడా మండపంలో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. స్థానాచార్యులు రాజగోపాల్ పర్యవేక్షణలో వైదికులు దేవస్థానం నిర్ణయించిన రూ.2500 చెల్లించి భక్తుల గోత్రనామాలతో సంకల్పించారు. శాస్త్రవిధానంలో విశ్వక్సేనారాధన,"పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. లక్ష్మీ సహస్రనామ స్తోత్రాని పఠిస్తూ పదిమంది వైదికులు పది ఆవృతలు(పదిసార్లు) కుంకుమార్చన చేశారు. తరువాత మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చి భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. సాయంతరం అమ్మవార్ల తిరువీధి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వేంద్ర త్రినాథ రావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండ దిగువ పూదోటలో కొలువుదీరిన పద్మావతీ, అలివేల్ మంగా సమేత వేంకటేశ్వరస్వామి దేవళం లోనూ శ్రావణలక్ష్మీ ఆరాధన వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తిని ప్రత్యేక వేదికపై ఉంచి అర్చకుడు భార్గవ్ భక్తుల గోత్ర నామాలతో ఆరాధనకు శ్రీకారం చుట్టారు. లక్ష్మీ సహస్రనామావళి పఠనంతో కుంకుమార్చన జరిపారు.

అన్నంరాజునగర్‌లో..

కొమ్మాది : అన్నంరాజునగర్‌లోని అష్టలక్ష్మీ దేవాలయంలో శ్రావణ మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకుడు చామర్తి శ్రీధరస్వామి ఆధ్వర్యంలో లక్ష్మీ నారాయణులకు తోమాలసేవ నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణులకు వజ్ర కవచ ధారణ జరిపారు. సాయంత్రం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్తలు అన్నంరాజు సత్యనారాయణ, రమాదేవి దంపతులు అష్టలక్ష్మీ హోమం నిర్వహించారు.

భీమునిపట్నంలో..

భీమునిపట్నం : పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని పసుపు కొమ్ములతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు 300 రాఖీలు పంపిణీ చేశారు.

పద్మనాభంలో..

పద్మనాభం : పద్మనాభంలోని కుంతీమాధవస్వామి ఆలయంలో లక్ష్మీ సన్నిధి, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, మద్ది సాగర దుర్గమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాగర దుర్గ ఆలయంలోని అమ్మవారికి ఆలయ ధర్మకర్త బుగత సత్యనారాయణ బంగారు శతమానం బహూకరించారు. కుంతీమాధవస్వామి ఆలయంలో, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సాయంత్రం విశేష అర్చనలు చేశారు.


విజయానందపురం వద్ద రోడ్డుపై ఉన్న గోతులు


రెడ్డిపల్లి వద్ద పెద్ద పెద్ద గోతులతో రోడ్డు

అధ్వానంగా పద్మనాభం, చిన్నాపురం రోడ్డు

పద్మనాభం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పద్మనాభం, చిన్నాపురం జంక్షన్ ఆర్అండ్‌బీ రోడ్డు అధ్వా నంగా ఉండడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనేళ్లుగా ఈ రోడ్డుకు వార్షిక నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. పద్మనాభం జంక్షన్‌లోను, నర్సాపురం జంక్షన్, తునివలస, విజయానందపురంలో రోడ్డుపై పెద్ద, పెద్ద గోతులు ఏర్పడడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, జీపులు, ఆటోలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. సంబంధిత శాఖాధికారులు కనీసం గోతులు పూడ్చడానికి కూడా చర్యలు తీసుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు కూడా రహదారుల పరిస్థితి చూసి అధికారులతో మాట్లాడి కనీసం తాత్కాలిక మరమ్మతులు చేపట్టడానికి కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. పద్మనాభం - రెడ్డిపల్లి రోడ్డు విస్తరణలో సింహభాగం పనులు పూర్తి చేసినా అర కిలోమీటరు రోడ్డును అలాగే విడిచిపెట్టేయడంతో పెద్ద, పెద్ద గోతులు ఏర్పడ్డాయి. వర్షాకాలంలో వాహనదారులకు ఆ గోతులు కానరాక అందులో పడి గాయాలపాలైన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గతుకులమయంగా ఉన్న పద్మనాభం - చిన్నాపురం జంక్షన్‌లోని రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

ఆనందపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలోని గండిగుండం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందినట్టు సీఐ చింతా వాసునాయుడు తెలిపారు. గండిగుండం గ్రామానికి చెందిన మదపాడ రాము (60) జాతీయ రహదారి దాటుతుండగా పెందుర్తి నుంచి ఆనందపురం వైపు వచ్చిన గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొంది. రాము తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

టీడీపీ కార్యాలయం నిర్మాణానికి చర్యలు

పద్మనాభం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని ఎన్టీఆర్ పార్కులో టీడీపీ కార్యాలయం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇటీవల భూమి పూజ చేశారు. శుక్రవారం నుంచి నిర్మాణ పనులను ప్రారంభించారు. గతంలో ఇక్కడ పార్టీ కార్యాలయం నిర్మాణం చేపట్టగా వైసీపీ ప్రభుత్వం కూల్చివేయడంతో మళ్లీ నిర్మిస్తున్నారు.

అక్రమ భవన నిర్మాణంపై ఫిర్యాదు


ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనం

ఆనందపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎల్‌వీపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టడంతో స్థానికులు తహసీల్దార్ శ్రీనుబాబుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరు 281పిలో కొంత మంది 11 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి,భారీ భవనం నిర్మిస్తున్నారు. రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఈ నిర్మాణం జరుగుతున్నా... అధికారులు పట్టించుకోకపోవడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ ప్రాంతానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకులు, దళిత నాయకులు కుమ్మక్కై ప్రభుత్వ భూమి సుమారు 80 సెంట్లు వరకు ఆక్రమించి, ప్లాట్లుగా అమ్మకాలు జరిపినట్టు స్థానికులు చెబుతున్నారు. ఆ స్థలంలో ఉన్న బోరును కూడా ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మిస్తున్నారు. అధికారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

క్రీడల్లో ఆనందపురం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ


జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు

ఆనందపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని జిల్లాస్థాయిలో జరిగే పలు పోటీలకు ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉమ్మడి ఎస్ఏపీ సమగ్ర క్రీడా సముదాయంలో శుక్రవారం ఈ ఎంపిక పోటీలు జరిగాయి. ఖోఖోలో బి. హర్షవర్ధన్, గౌతమ్, 100 మీటర్ల పరుగులో చరణ్, ఎం. శ్రీను, 400 మీటర్ల పరుగులో లక్ష్మణ్, 800 మీటర్ల పరుగులో గణేశ్, లాంగ్ జంప్‌లో కిరణ్, వినయ్ విజయం సాధించి జిల్లాకు ప్రాతినిధ్యం వహించడానికి అవకాశం పొందారు. విద్యార్థులను పిడి నరసింహమూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

నానోపార్టికల్స్‌తో బహుముఖ ప్రయోజనాలు

సాగర్‌నగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రసాయన శాస్త్రంలో మెటల్ నానోపార్టికల్స్ బహుముఖ ప్రయోజనకారిగా నిలుస్తున్నాయని నేషనల్ కెమికల్ లేబొరేటరీ మెటీరియల్ రసాయనిక శాస్త్రవేత్త, నానో పరిశోధనా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బీఎల్‌వీ ప్రసాద్ అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మెటల్ నానో పార్టికల్స్ వినియోగం వైద్య, పర్యావరణం, శక్తి ఉత్పాదక రంగాల్లో పెరుగుతోందని వెల్లడించారు. విద్యార్థులు నూతన పదార్థ విజ్ఞానంపై దృష్టిసారించాలన్నారు.

భూ సమీకరణ పేరుతో దోపిడీ : సీపీఎం

ఆనందపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : భూ సమీకరణ పేరుతో రైతుల సాగు భూములను స్వాధీనం చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వినియోగించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని సీపీఎం నాయకుడు, 78వ వార్డు కార్పొరేటర్ గంగారావు ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి శొంఠ్యాం పంచాయతీ మిందివానిపాలెం, కణమాం పంచాయతీ గొరింట, భీమన్నదొరపాలెం, గిడిజాల, తంగుడుబిల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలోనూ ఇలాగే వందల ఎకరాల సాగు భూములను స్వాధీనం చేసుకుని, రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిపారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. గ్రామసభలు నిర్వహించి, రైతుల అభిప్రాయాలు సేకరించడానికి ప్రభుత్వం షెడ్యూలు ఖరారు చేసిందని, భూములు అమ్మి విశాఖ మెట్రో రైలుకు నిధులు సమకూర్చాలని యోచిస్తున్నారని ఆరోపించారు. భూ దోపిడీకి వ్యతిరేకంగా రైతులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లకు ర్యాంకులు

... 5వ పేజీ తరువాయి

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహణకు నాలుగు, ఆరోగ్య పరీక్షల నిర్వహణకు నాలుగు, పీ4 ప్రోగ్రామ్‌లో భాగంగా స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాల నిర్వహణ, వనరుల సమీకరణకు మరో నాలుగు మార్కులు, క్రమశిక్షణ, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినందుకు ఆరు, టెక్నాలజీ అప్‌గ్రేడేషన్, ఇన్నోవేషన్‌కు నాలుగు, హాస్టళ్లపై పత్రికల్లో వచ్చే కథనాలకు అధికారుల వివరణకు రెండు మార్కులను కేటాయించారు. ఆరు అంశాల్లో సాధించిన మార్కులను బట్టి హాస్టళ్లకు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు ప్రకటించనున్నారు.

వందలాది మంది విద్యార్థులు

జిల్లాలోని బీసీ, సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన వసతి గృహల్లో వందలాది మంది విద్యార్థులు ఉన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 23 హాస్టళ్లు ఉన్నాయి. ఇందులో ఎనిమిది ప్రీ మెట్రిక్, మరో 15 పోస్టు మెట్రిక్ హాస్టళ్లు. వీటిలో 1,720 సీట్లు ఉండగా, ప్రస్తుతం 1011 మంది విద్యార్థులు ఉన్నారు. మరో 509 ఖాళీలు ఉన్నాయి. డిగ్రీ ప్రవేశాలు పూర్తయ్యే నాటికి సీట్లన్నీ భర్తీ అవుతాయని అధికారులు చెబుతున్నారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ పరిధిలో 12 ప్రీ మెట్రిక్, 16 పోస్టు మెట్రిక్ హాస్టల్స్ ఉన్నాయి.ఇందులో 1,800 సీట్లు ఉండగా, ఇప్పటికే 1644 మంది విద్యార్థులు ఉన్నారు.మరో 156 మాత్రమే ఖాళీ ఉన్నాయి.

వసతి గృహాలకు వలంటీర్లు

ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు రాయడం, చదవడం, లెక్కలు చేయడం వంటివి నేర్పించేందుకు వలంటీర్లను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో ప్రీ మెట్రిక్ హాస్టల్‌కు ఒక్కో వలంటీర్‌ను నియమించనున్నారు. రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనాన్ని చెల్లించనున్నారు.

పోటీతత్వంతో మెరుగైన ఫలితాలు

- కె.రామారావు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్

వసతి గృహాల మధ్య పోటీని పెంచడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. యూనివర్సిటీలు, కాలేజీలకు ఇస్తున్న మాదిరిగానే వసతి గృహాలకు ర్యాంకులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది మెరుగైన ఫలితాల సాధనకు దోహదం చేస్తుంది. ఇది హాస్టల్‌కు ర్యాంకు అనడం కంటే వార్డెన్‌కు ఇచ్చే ర్యాంకుగా భావించాల్సి ఉంటుంది. వార్డెన్లు అంకితభావంతో పనిచేసి మంచి ఫలితాలను సాధించి పేరు పొందేందుకు ఇది ఉపకరిస్తుంది.

లోకేశ్ సీరియస్

... 5వ పేజీ తరువాయి

మేయర్, ఇద్దరు ఎమ్మెల్యేలు చూస్తున్నారని తాము కొంత నిర్లిప్తతతో ఉన్నాం తప్ప మరొకటి కాదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. జీవీఎంసీలో కార్పొరేటర్లు అసంతృప్తిగా ఉండడానికి నగరంలో పార్టీ కీలక నేతలు కారణమని మరో నేత వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి వచ్చిన కార్పొరేటర్లను కనీసం పట్టించుకోకపోవడంతో వారిలో కొందరు ఈ ఎన్నికల్లో వ్యతిరేకంగా పనిచేశారని అనుమానం వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఒకరిద్దరు ఎమ్మెల్యేల ప్రవర్తన ఇందుకు కారణమనే వాదన ఉందని వివరించారు. ఇటీవల కార్పొరేటర్లు సూచించిన పనులను జీవీఎంసీ అధికారులు మంజూరుచేస్తే ఒక ప్రజా ప్రతినిధి అభ్యంతరం వ్యక్తం చేయడంపై కొందరు కార్పొరేటర్లు అసంతృప్తితో ఉన్నారని, బహుశా ఇది కూడా ఓటమికి కారణం కావచ్చునని పేర్కొన్నారు. చివరగా లోకేశ్ మాట్లాడుతూ ఓటమికి గల కారణాలు విశ్లేషిస్తూ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో నివేదిక తయారుచేసి లోకేశ్‌తోపాటు సీఎంకు పంపాలని నిర్ణయించారు. బహుశా ఒకటి, రెండు రోజుల్లో నివేదిక పంపనున్నారు.

4 థీమ్ టౌన్‌షిప్‌లు

... 5వ పేజీ తరువాయి

వస్తాయి. ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపడతారు.

5 లక్షల మందికి ఉపాధి లక్ష్యంగా...

ఈ నాలుగు థీమ్ బేస్డ్ టౌన్‌షిప్‌ల ద్వారా ఐదు లక్షల నుంచి ఆరు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్‌లు తెలిపారు. ఈ ప్రాజెక్టులను పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపడతామని, వీటికి డిజైన్లు తయారు చేయడానికి ఆర్కిటెక్ట్‌లను ఆహ్వానిస్తూ ప్రకటన కూడా జారీ చేశామన్నారు.

పేలుడుపై దర్యాప్తు

... 5వ పేజీ తరువాయి

షైఖేల్ పీటర్ అలియాస్ శ్రీనివాస్, ముత్యాలనాయుడు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం వారి కుటుంబీకులకు అందజేశారు. ఇక ఈ ఘటనలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ముగ్గురి పరిస్థితి విషమంగానే ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. సొంతంగా వెల్డింగ్ షాపు పెట్టుకొని మరికొందరికి ఉపాధి కల్పిస్తూ సంతోషంగా ఉన్నామని, భగవంతుడు ఈ విధంగా అన్యాయం చేస్తాడని అనుకోలేదని గణేష్ భార్య సుధా మార్చురీ వద్ద భోరున విలపించింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనలో చనిపోయిన చింతకాయల ముత్యాలు కుటుంబం బుక్కా వీధిలోనే నివాసం ఉంటున్నది. ముత్యాలుకు భార్య (ప్రమీల), ఇద్దరు కుమారులు ఉన్నారు.

తుది దశకు ఆలయం పైకప్పు మరమ్మతులు


పైకప్పుపై ఫినిషింగ్ పనులు

సింహాచలం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అప్పన్న ఆలయం పైకప్పుపై చేపడుతున్న మరమ్మతు పనులు తుది దశకు చేరుకున్నాయి. చిన్న వర్షం పడినా ఆలయంలో అనేక ప్రాంతాలు నీటిమయమై భక్తులు, సిబ్బంది ఇబ్బందులు పడేవారు. దేవస్థానం అధికారులు పలుమార్లు తాత్కాలిక మరమ్మతులు చేయించినప్పటికీ ఉపయోగం లేకుండాపోయేది. ఎట్టకేలకు పూణేకు చెందిన వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్టు ఆలయ మరమ్మతులను సనాతన సంప్రదాయ రీతిలో చేపట్టేందుకు ముందుకు వచ్చింది. అందుకు అవసరమైన సుమారు రూ. 5 కోట్లు ఖర్చు చేయడానికి దేవదాయ శాఖతో ఎంఓయూ చేసుకుంది. ఈమేరకు ఈఏడాది మార్చిలో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఏఈఓ తిరుమలేశ్వరరావు, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ఇటీవల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలానికి ముందుగానే పనులు పూర్తయ్యేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

5న డీఎస్ఎన్ఎల్‌యూ 12వ స్నాతకోత్సవం

సబ్బవరం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం సెప్టెంబరు 5వ తేదీన నిర్వహించనున్నట్టు వర్సిటీ వీసీ, ప్రొఫెసర్ డి సూర్యప్రకాశరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజు 8, 9, 10, 11వ స్నాతకోత్సవాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా సంవత్సరాల్లో కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులందరికీ ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రదానం చేస్తామన్నారు. డిగ్రీలు అందుకునేందుకు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

'వైసీపీ హయాంలో పంచాయతీలు నిర్వీర్యం'

డాబాగార్డెన్స్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కేంద్రం పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా పంపిన నిధులను వైసీపీ ప్రభుత్వం సర్పంచుల ఖాతాల్లో జమ చేయకుండా సుమారు 8669 కోట్ల రూపాయలను దారి మళ్లించి పంచాయతీల వ్యవస్థను భ్రష్టు పట్టించిందని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



వేంకటేశ్వర ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో వ్రతంలో పాల్గొన్న మహిళలు

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులోని శ్రీవేంకటేశ్వర ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం సామూహిక శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా నిర్వహించారు. సమీప ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తుల సమక్షంలో వ్రత కథనంతో వేద మంత్రాల మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు.

రూ.39 లక్షలతో వంతెన విస్తరణ పనులు

- రెండో సెక్టరు నుంచి ఆరో సెక్టరును కలిపే ప్రాంతంలో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు
- ఫలించనున్న ఏళ్ల నాటి కల



విస్తరణ చేపట్టనున్న వంతెన ప్రాంతం

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 18వ వార్డులోని ఎంవీపీ కాలనీలో ఓ ఇరుకైన వంతెన వద్ద ప్రయాణికుల కష్టాలు కొద్ది రోజుల్లో తీరనున్నాయి. ఈ వంతెన విస్తరణను త్వరలో చేపట్టనున్నారు. ఇది ఎన్నాళ్ల నుంచి ఉన్న డిమాండ్. ఇన్నాళ్లూ అధికారగణం, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. ఎంవీపీ కాలనీలోని రెండు, ఆరు సెక్టర్లను విడదీసే విధంగా గెడ్డ ప్రవహిస్తోంది. ముడసర్లోవ నుంచి, హనుమంతువాక మీదుగా గెడ్డ ప్రవహిస్తూ ఎంవీపీలోని పలు సెక్టర్ల నుంచి సముద్రంలోకి కలుస్తోంది. పలు చోట్ల వంతెనలు వెడల్పుగానే ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలో మాత్రం వంతెన ఇరుగ్గా ఉంటుంది. నిర్మాణంలో నాలుగు మీటర్ల వెడల్పు ఉన్నా, ఇటూ అటూ రక్షణ గోడల వల్ల రహదారి ఇరుకైంది. ఒకేసారి రెండు ఆటోలు ఎదురెదురుగా వస్తే ఒకటి వంతెన చివరి భాగంలో నిలిచిపోవాల్సిందే. వంతెనకు ఓ వైపు రెండో సెక్టరు ఉంటుంది. సరిగ్గా ఇక్కడి వరకూ ఎంవీపీ క్యాన్సర్ ఆస్పత్రి నుంచి, అలాగే వెంకోజీపాలెం వైపు ఉన్న ప్రధాన రహదారి నుంచి విశాలమైన రహదారి ఉంది. కాస్త భారీ వాహనాలు ఏవి వచ్చినా, ఈ వంతెన మీదుగా వెళ్లే అవకాశాలు లేవు. దీంతో వెనక్కు వెళ్లి మరో దారి వెతుక్కోవాల్సి ఉండేది. తాజా విస్తరణతో ఈ కష్టాలన్నీ తీరే అవకాశం ఉంది.

కార్పొరేటరు గొలగాని మంగవేణి వినతి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చొరవతో ఎట్టకేలకు ఈ వంతెన విస్తరణకు జీవీఎంసీ రూ.39 లక్షలు మంజూరు చేసింది. ఇటీవలే విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. కొద్ది రోజుల్లోనే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న వంతెన పద్నాలుగు అడుగుల పొడవు, పన్నెండు అడుగుల వెడల్పు ఉందని, తాజాగా మరో పన్నెండు అడుగులతో విస్తరించనున్నట్టు జీవీఎంసీ సహాయ ఇంజనీరు అప్పలనాయుడు తెలిపారు. అప్పుడు వంతెన సుమారు 24 అడుగుల వెడల్పు ఉంటుందన్నారు. మూడు నుంచి, నాలుగు నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.

రాఖీ దుకాణాలు కిటకిట

వెంకోజీపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ నేపథ్యంలో శుక్రవారం రాఖీ దుకాణాల వద్ద సందడి నెలకొంది. మహిళలు రాఖీలు కొనుగోలు చేసేందుకు బజార్లకు పెద్ద ఎత్తున తరలి రావడంతో అన్ని ప్రాంతాల్లోని దుకాణాల వద్ద కోలాహలం కనిపించింది. రంగురంగులు... వివిధ డిజైన్లు.. వివిధ ధరల్లో లభించే రాఖీలను కొనుగోలు చేసేందుకు మహిళలు ఎగబడ్డారు. తమ సోదరులకు అందమైన రాఖీని కట్టి వారి అభినందనలు పొందాలని ఆశ పడుతూ మహిళలు ఆతృతతో దుకాణాల వద్ద పోటీపడ్డారు. రాఖీని బట్టి కనీసం రూ.10 నుంచి రూ.200 ల వరకు రాఖీలను ఎక్కువగా విక్రయాలు జరిగాయి.

తుంగభద్ర వారియర్స్ జెర్సీ ఆవిష్కరణ

రామ్‌నగర్ ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-4 కోసం తుంగభద్ర వారియర్స్ క్రికెట్ జట్టు కొత్త జెర్సీని శ్రీకాకుళం శాసన సభ్యుడు గోండు శంకరరావు ఆవిష్కరించారు. శుక్రవారం రామ్‌నగర్‌లోని హోటల్ గ్రీన్‌పార్కులో తుంగభద్ర క్రికెట్ టీమ్ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు జ్యోతి ప్రజ్వలన చేసి జెర్సీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్-4లో స్థానిక క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తు వారిలో ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వారియర్స్ యజమాని శేషకుమార్ సిదార్ధ మురకొండ కోచ్ ఏజీ ప్రదీప్ కెప్టెన్ మహీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు

- ఇళ్లల్లో వరలక్ష్మీ వ్రతాలు
- ఆలయాల్లో ప్రత్యేక ఆరాధనలు



హెచ్‌బీ కాలనీ గాయత్రి దేవి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు



కొత్త వెంకోజీపాలెం రాజరాజేశ్వరి ఆలయంలో మహిళల పూజలు

వెంకోజీపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం కొత్తవెంకోజీపాలెంలోని శ్రీరామానంద ఆశ్రమం గౌరీ జ్ఞానలింగేశ్వరాలయ దేవస్థానంలోని వేంచేసి ఉన్న రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునే మహిళలు నిద్ర మేల్కొని వివిధ వంటలను తయారుచేసుకుని, పలు కంఠాభరణాలు, పిండి వంటలు చేసి ఇళ్లలో వరలక్ష్మీదేవి వ్రతాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆలయానికిచేరుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రధానార్చకులు ప్రకాశ్‌శర్మ, సుబ్రహ్మణ్య శాస్త్రి, భాస్కర్ శర్మలు మహిళల గోత్ర నామాలతో అర్చనలు చేసి,కుంకుమాభిషేకాన్ని చేశారు. భక్తిశ్రద్ధలతో మహిళలంతా అమ్మవారిని కొలిచారు.



హెచ్‌బీకాలనీ సంజయ్‌గాంధీ కాలనీలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి

హెచ్‌బీ కాలనీ గాయత్రి ఆలయంలో..

హెచ్‌బీ కాలనీలోని బహుముఖ గాయత్రి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సాయంత్రం లలితా సహస్రనామాలను మహిళలు పఠించారు. గాయత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మంత్రాలను జపించారు. ఆలయ అర్చకులు వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

సంజయ్‌గాంధీ కాలనీ కనకదుర్గ ఆలయంలో...

గ్రేటర్ పరిధిలోని 16వ వార్డు సంజయ్‌గాంధీ కాలనీ కనకదుర్గా అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రావణ లక్ష్మి పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలంతా తమ ఇళ్లల్లో పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ అమ్మవారి వ్రతాన్ని చేసుకొని ఆలయానికి వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమలను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించారు. ఆలయ అర్చకుడు వెంకటరావుశర్మ భక్తుల గోత్ర నామాలతో అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చన జరిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సిరిశెట్టి నారాయణరావు, మురళి, సూర్యనారాయణ, సుందరరావు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ, పరిసర ప్రాంతాల్లో శ్రావణ శుక్రవారం సందడి కనిపించింది. మహిళలు వేకుల జామునే మేల్కొని ఇళ్లల్లో వరలక్ష్మీదేవి పూజలు చేశారు. అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన పాయసాన్నాలు నివేదన చేశారు. వివిధ రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఆరిలోవ పాత డెయిరీ ఫారం వెటర్నరీ కాలనీలో ఉన్న నూకమాంబ అమ్మవారి ఆలయంలో పలువురు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజలో పాల్గొన్నారు. వేద పండితులు ఉదయ శర్మ వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య పూజలు జరిగాయి.



పూజలు అందుకుంటున్న పాత డెయిరీ ఫారం వద్ద నూకమాంబ

ప్రజా ప్రతినిధులు, అధికారులకు రాఖీలు కట్టిన బ్రహ్మాకుమారీలు



దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు రాఖీలు కడుతున్న బ్రహ్మాకుమారీలు

మద్దిలపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆత్మీయ అనురాగాలకు చిహ్నం రాఖీ పండు అని ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. శివాజీపాలెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వంశీకృష్ణకు బ్రహ్మాకుమారీలు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. మౌంట్ అబూలోని బ్రహ్మాకుమారి సంస్థ ప్రధాన కార్యాలయంలో అక్టోబర్‌లో నిర్వహించే వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏటా సోదరీమణులు బ్రహ్మాకుమారీలు తనకు రాఖీ కడుతూ చూపించే ఆత్మీయత మరిచిపోలేనిదన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలక ప్రతీక గా జరుపుకునే రాఖీ పౌర్ణమి అందరూ నిర్వహించుకొని మానవ సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు.

వీఎంఆర్డీఏ చైర్మన్‌కు..

సిరిపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రక్షాబంధన్ వేడు పురస్కరించుకొని బ్రహ్మాకుమారీస్ ప్రతినిధులు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్‌కు తిలకం పెట్టి రాఖీ కట్టారు .శుక్రవారం వీఎంఆర్డీఏ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఈ వేడుకలను జరిపారు. బ్రహ్మాకుమారీస్ ప్రతినిధులు రూపవతి, పావని, స్మిత, అర్చన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ రక్షా బంధన్ వేడుక సోదరుడు-సోదరి సంబంధాన్ని గౌరవిస్తుందన్నారు.రక్షాబంధన్ అనేది సోదరి సోదరుల మధ్య మాత్రమే కాకుండా ఆధ్యాత్మికంగా స్నేహపూర్వకంగా, సామాజికంగా కూడా రక్షణకు చిహ్నమని పేర్కొన్నారు.



వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌కు రాఖీ కడుతున్న దృశ్యం

జీవీఎంసీ కమిషనర్‌కు..

వెంకోజీపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రక్షాబంధన్ సందర్భంగా మహారాణిపేట బ్రహ్మకుమారీల మెడిటేషన్ సెంటర్ అధినేత బ్రహ్మకుమారీ సిస్టర్ శివలీల జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో కమిషనర్ కేతన్ గార్గ్‌కు రాఖీను కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



జీవీఎంసీ కమిషనర్‌కు రాఖీ కడుతున్న సిస్టర్ శివలీల

దళిత యువకుడిపై దాడి హేయం

- సమన్వయ లోపంతోనే స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఒక సీటు కోల్పోయాం
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



మాట్లాడుతున్న గండి బాబ్జీ

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో దళిత యువకుడిని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుయాయులు అమానుషంగా బంధించి కొట్టడం అత్యంత హేయమైన చర్య అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత యువకుడిపై దాడి చ చేసిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిత్యం వేదాలు వల్లించే కరుణాకరణ రెడ్డి ఇటువంటి దురాగతాలకు పాల్పడడం శోచనీయమన్నారు. అధికారం కోల్పోయి ఏడాదైనా వైసీపీ నేతలు ఇంకా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలే తప్పా ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పదిలో ఒక సీటు కోల్పోవడానికి సమన్వయ లోపమే కారణమని ఆయన వ్యాఖ్యానించారు. మేయర్, ఇద్దరు ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలను పర్యవేక్షించారని, పది స్థానాలు గెలుస్తామని ఆశించారని, అయితే ఎక్కడో జరిగిన లోపం వల్ల ఒక సీటును కోల్పోవడం బాధాకరమన్నారు. ఇందుకు తామంతా బాధ్యులమేనని బాబ్జి అంగీకరించారు. దీనిపై విశ్లేషణ చేస్తున్నామని పేర్కొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల అడ్డాగా శ్రీకాంత్‌నగర్

- ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నిలుపుతుండడంతో ఆకతాయిలు చేరి అల్లరి



శ్రీకాంత్‌నగర్‌లో ప్రైవేటు ట్రావెల్స్ నిలిపే ప్రాంతం

ఆరిలోవ, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : స్థానిక శ్రీకాంత్ నగర్ లే అవుట్‌లో పలు ప్రైవేటు ట్రావెల్స్ కంపెనీలకు చెందిన బస్సులు పార్కింగ్ చేస్తుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఒక వ్యక్తి బస్సుల నిర్వాహకుల నుంచి కొంత మొత్తం వసూలు చేస్తుంటాడు. ఆయనకు కూడా ట్రావెల్స్ కంపెనీ ఉన్నందున ఆయన వాహనాలతో పాటు ఇతర బస్సులు కూడా ఇక్కడ పార్కింగ్ చేస్తున్నారు.

ఈ విధంగా ఈ పాంతంలో రోజూ సుమారు 50 వరకు బస్సులు పార్కింగ్ చేస్తున్నారు. ఈ బస్సులన్నింటినీ వాటర్‌తో శుభ్రం చేయుటకు అనువుగా ఉండడం వల్ల ఇక్కడ వాహనాలను నిలిపి వాటిని వాషింగ్ చేస్తుంటారు. దీంతో రోడ్డు బురద మయంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ పార్కింగ్ ప్రదేశంలో బస్సులు ఉండడంతో చాటుగా ఉండడం వల్ల గంజాయి బ్యాచీలు, ఆకతాయిలు చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. కాబట్టి ఈ ప్రాంతంపై పోలీసుల దృష్టి సారించి ప్రశాంతత నెలకొల్పాలని కోరుతున్నారు.

హైస్కూలు ఆవరణలో మందుబాబుల ఆగడాలు

- చీకటి పడితే చాలు ప్రధాన గేటు వద్దకు చేరి మద్యం సేవనం
- మద్యం మత్తులో సీసాలు పగుల గొడుతుండడంతో విద్యార్థులు, పాదచారులకు తప్పని ఇబ్బందులు



తోటగరువు హైస్కూలు గేటు సమీపంలో పడి ఉన్న ఖాళీ మద్యం సీసాలు, గాజు పెంకులు

ఆరిలోవ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : తోటగరువు జిల్లా పరిషత్తు హైస్కూలు ప్రాంతం మందుబాబులకు అడ్డాగా మారింది. చీకటి పడితే చయాలు హైస్కూలు గేటు సమీపంలో మందుబాబులు ఈ ప్రాంతానికి చేరుకొని యథేచ్ఛగా మద్యం తాగుతుంటారు. తాగిన తర్వాత ఖాళీ మద్యం సీసాలను అది స్కూలు అన్న స్పృహ లేకుండా అక్కడ వేస్తుంటారు. కొందరైతే తాగిన మత్తులో ఏం చేస్తున్నారో అన్న విచక్షణ లేకుండా సీసాలను నేలకేసి కొట్టడంతో అవి పగిలిపోయి గాజుపెంకులు చెల్లాచెదురుగా పడుతుంటాయి. ఉదయం స్కూలు వచ్చే విద్యార్థులు, అటుగా రాకపోకలు సాగించే వారి కాళ్లకు గాజుపెంకులు గుచ్చుకొని గాయాల పాలవుతున్నారు.

ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్కూలు ఆవరణలో తాగుబోతుల ఆగడాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సినిమా గైడ్

- **సార్, మేడమ్** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **కింగ్డమ్** : జగదాంబ
- **సన్ ఆఫ్ సర్దార్** : రమాదేవి
- **మహావతార్ నరసింహ** : సంగం, కిన్నెర, వెంకటేశ్వర-1, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)
- **హరిహర వీరమల్లు** : శారద, మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీకాంతి, సౌజన్య, సుకన్య (గోపాలపట్నం), మౌర్య, నటరాజ్ (పెందుర్తి). మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకన్య, కన్య, హెవెన్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 46, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 36, బెండకాయలు 32, పచ్చిమిర్చి 60, కాకరకాయలు 28, బీరకాయలు 30, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 18, క్యారెట్ 32, దొండకాయలు 34, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 70, బరబాటి 22, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 75, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 74, కీరదోస 32, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 34, చిలగడదుంపలు 44, కంద 42, దేముడు చిక్కుడు 90, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 36, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు బ్రాయ్

రైతు ధర	85
లైవ్ ధర	105
విత్ స్కిన్	180
స్కిన్‌లెస్	190

సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలు అందజేత



సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులకు సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అందజేశారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీటిని అందించారు. పెదజాలారి పేటకు చెందిన చింతపల్లి పద్మకు రూ.50 వేలు, సురకల గురమ్మకు రూ. 50 వేలు, కంటుముట్చి శ్యామలకు రూ. 50 వేలు, లాసన్స్‌బే కాలనీకి చెందిన చింతపల్లి జ్యోతికి రూ.50 వేలు చొప్పున మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, అతని తనయుడు, టీడీపీ యువనేత ప్రతాప్‌రుద్ర బాధితులకు అందించారు.

కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గొలగాని మంగవేణి, బాపిరాజు, తెడ్డురాజు, కాళ్ల శంకర్, గేదెల లావణ్య, నక్క కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వేపగుంటలో దారి దోపిడీ

- రూ. 50 వేలు అపహరించుకుపోయిన గుర్తుతెలియని వ్యక్తులు



వేపగుంటలో విచారణ చేస్తున్న పోలీసులు

పెందుర్తి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వేపగుంట అప్పలనర్సయ్య కాలనీలో ఒంటరిగా వస్తున్న వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కాపుగాసి రూ.50వేల నగదును దోచుకున్నా సంఘటన జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... దయ్యాల శ్రీనివాస్(35) అనే వ్యక్తి నాయుడుతోటలోని ఓ పండ్ల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఎప్పటిలానే గురువారం రాత్రి పని పూర్తిచేసుకుని ఇంటికి వస్తుండగా గుర్తుతెలియాని వ్యక్తులు ఇతనిపై దాడిచేసి నగదును దోచుకున్నారు. ఈ క్రమంలో శ్రీనివాస్‌పై పిడిగుద్దులతో మూకుమ్మడిగా దాడి చేశారు. కొద్ది సేపటికి అతను తేరుకుని ఇంటికి చేరుకున్నాడు. వైద్యం నిమిత్తం శుక్రవారం కేజీహెచ్‌లో జాయిన్ అయ్యాడు.

అనంతరం పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. క్రైమ్ ఎస్ఐ సూరిబాబు పర్యవేక్షణలో హెచ్‌సీ నాగరాజు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని, సమీపంలో గల సీసీ కెమేరాలు పరిశీలించి ఆధారాలు సేకరణ చేపట్టారు. ఈ దాడి గురించి స్థానికులను ఆరా తీస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆధారాలు లభించిన అనంతరం దుండగులను పట్టుకుంటామన్నారు.

రాయలసీమను ప్రత్యేక రాష్ట్రం చేయాలి

రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ ప్రెసిడెంట్ డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్రాన్ని 2029లోగా ప్రకటించా లని రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ ప్రెసిడెంట్ డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశా రు. శుక్రవారం ఉదయం నగరంలోని ఒక హోటల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ నుంచి ఎంతోమంది ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ ఆ ప్రాంతం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌తో ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ క్రమంలోనే విశాఖలో ఉన్న రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రముఖులను కలిసేందుకు వచ్చినట్టు వెల్లడించారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో రాజధాని పెట్టాల్సి ఉందని, కానీ...హైదరాబాద్‌ను చేశారన్నారు. మళ్లీ ఇప్పుడు అమరావతిని రాజధాని చేశారన్నారు. మరో నాలుగేళ్లలో రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా గానీ, కేంద్ర పాలిత ప్రాంతంగా గానీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అన్ని పార్టీల మద్దతును తాను కూడగట్టే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయకపోతే తాను ప్రాణత్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు.

నేడు శాంతిధామంలో రక్షా బంధన్ వేడుకలు

మురళీనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) ; జీవీఎంసీ 50వ వార్డు పరిధిలోని మురళీనగర్ బ్రహ్మకుమారీ శాంతిధామంలో శనివారం ఉదయం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించనున్నట్టు శాంతిధామం ఇన్‌చార్జి బీకే .అపరంజి తెలిపారు. ఉదయం ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనల మధ్య అన్నదమ్ముల ఆత్మీయ బంధాన్ని తెలియజేస్తూ బ్రహ్మకుమారీలు రాజకీయ ప్రముఖుల నుంచి స్థానిక సేవా సంస్థల ప్రతినిధుల వరకు రక్షా బంధనాల్ని కట్టే కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలియజేశారు. స్థానికులు, విద్యార్థులు సహా కాలనీ వాసులు హజరయ్యే కార్యక్రమం వేడుకగా జరపనున్నట్టు పేర్కొన్నారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు

మాధవధార, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) ; శ్రావణ మాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకొని మురళీనగర్ ప్రాంతంలోని ఆలయాల్లో వరలక్ష్మీ వ్రత వేడుకల్ని ఘనంగా జరిపారు. గ్రేటర్ విశాఖ 51వ వార్డు సీతన్నగార్డెన్స్‌లోని శ్రీకనకమహాలక్ష్మి దేవాలయం, 50వ వార్డు మురళీనగర్ హైస్కూలు సమీపంలోని గాయత్రీదేవి సన్నిధిలో శ్రావణ శుక్రవార అలంకారంలో పూజాధికాలు చేపట్టారు. బర్మాక్యాంపు శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆలయ అర్చకుడు బుచ్చిబాబుశర్మ అధ్వర్యంలో శ్రావణ మాస ఆరాధనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. నివాసిత కాలనీల్లో పండుగ సందర్భంగా ప్రత్యేక శోభ నెలకొంది.

సెంచరీతో శివమెత్తిన రైల్వే స్పోర్ట్సు ఆఫీసర్ హరినాథ్


శివనాథ్

విశాఖపట్నం, స్పోర్ట్సు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వాల్తేరు రైల్వే క్రికెట్ గ్రౌండ్‌లో శుక్రవారం బిగ్‌మెన్ క్రికెట్ క్లబ్‌తో జరిగిన మ్యాచ్‌లో డీఆర్ఎం వాల్తేరు ఎలెవెన్ ఓపెనర్, కెప్టెన్ హరినాథ్ సెంచరీతో (104) శివమెత్తాడు. బిగ్‌మేన్ బౌలర్లపై విరుచుకుపడి కేవలం 60 బంతుల్లో 18 బౌండరీలతో 104 పరుగులు చేశాడు. టాస్ గెలిచి తొలి బ్యాటింగ్ చేసిన డీఆర్ఎం ఎలెవెన్ 19.5 ఓవర్లలో 156 పరుగులు చేసింది. జట్టులో డీవీఎం (23), ఎస్.గణేష్ (14) మినహా మిగిలిన వారు విఫలమయ్యారు. బిగ్‌మెన్ బౌలర్లలో రవికిరణ్, తేజ చెరో మూడు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసి బిగ్‌మెన్ క్రికెట్ క్లబ్‌లో సంతోష్‌కుమార్, జైన్ రాణించి జట్టును ముందుకు నడిపించారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

కంచరపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 54వ వార్డు పరిధి ఇండస్ట్రియల్ ఎస్టేట్ సూర్యనగర్ నుంచి ప్రభుత్వ ఐటీఐ మార్గం గుండా వెళ్లే ప్రధాన కాలువ శిథిలం కావడంతో పూడికలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ఇక్కడ కాలువకు నాలుగు నెలల క్రితం అభివృద్ధి పనుల పేరుతో మరమ్మతులు చేపట్టారు. పనులు కాలువ పొడవులో కొంతదూరం మాత్రమే పూర్తిచేశారు. ఉపాధి కార్యాలయం నుంచి పాత ఐటీఐ జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వరకు కాలువకు ఎటువంటి మరమ్మతులు చేయలేదు. కాలువలో పూడికలు పేరుకుపోయి మురుగు నీరు ప్రవహించలేని స్థితిలో ఉండడంతో దోమలతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి పూర్తిస్థాయిలో ప్రధాన కాలువకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

ఆదమరిస్తే ప్రమాదం


అల్లిపురం రైల్వే రిజర్వేషన్ కేంద్రం వద్ద గొయ్యి

అల్లిపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అల్లిపురం రైల్వే రిజర్వేషన్ కేంద్రం కూడలి వద్ద ప్రమాదకరంగా గొయ్యి ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు. ఈ ప్రాంతంలో ఏడాది క్రితం కల్వర్టు మరమ్మతు కోసం గొయ్యిని తవ్వి వదిలేశారు. గొయ్యికి ఎదురుగా ఉన్న కాలువలో యువకుడు పడి మృతిచెందడం, 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో కాలువపై గేట్లు ఏర్పాటు చేశారు. కానీ ఈ గొయ్యి చుట్టూ పలకలు పేర్చి జీవీఎంసీ సిబ్బంది అలానే వదిలేశారు. ఇప్పుడు అది ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.

అధ్వానంగా ఉపాధి కార్యాలయం రోడ్డు

వెహికల్స్ బోల్తాపడుతుండడంతో వాహన చోదకులకు గాయాలు


రాళ్లు తేలి, గుంతలమయంగా మారిన జిల్లా ఉపాధి కార్యాలయానికి వెళ్లే రోడ్డు

కంచరపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కార్యాలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గతుకులమయమై రాళ్లుతేలి ఉండడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ జిల్లా ఉపాధి కార్యాలయం బాలికల ఐటీఐ ప్రాంగణంలోని ఒక బ్లాక్‌లో ఉంది. అయితే జిల్లా ఉపాధి కార్యాలయానికి చాలాకాలంగా ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదు. కార్యాలయంలో కనీస వసతులు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ప్రధాన రోడ్డు నుంచి ఉపాధి కార్యాలయం లోపలకు వెళ్లాలంటే రాళ్లపై నడవాల్సి వస్తోంది. గతుకులు, రాళ్లుదేరిన దారిలో వాహనాలు వెళ్లే క్రమంలో బోల్తాపడుతున్నాయి. వర్షం కురిసినప్పుడు ఆ దారిలో నీరు నిలిచిపోయి నడవలేని పరిస్థితి నెలకొంటుంది. ఎన్నోసార్లు వినతులు సమర్పించినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

వివాహితకు ఆశ్రయం కల్పించిన ఏయూటీడీ

అక్కయ్యపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కాకినాడకు చెందిన జ్యోతిశ్రీ (27)కి టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని నిరాశ్రయుల వసతిగృహంలో ఆశ్రయం కల్పించినట్టు అసోసియేషన్ ఫర్ అర్బన్ ట్రైబల్ డెవలప్‌మెంట్ (ఏయూటీడీ) కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. జ్యోతిశ్రీకి పెళ్ళయిందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. భర్త రోజూ కొడుతుండడంతో హింస భరించలేక ఇల్లు వదిలి పుట్టింటికి చేరుకొంది. పుట్టింటి వారు మళ్లీ అత్తారింటికి దిగబెట్టారు. అయితే మళ్లీ అత్త చాడీలు చెబుతూ తన భర్తతో కలిసి చిత్రహింసలకు పాల్పడుతుండడంతో జ్యోతిశ్రీ ఆ గృహహింసను తట్టుకోలేక ఇల్లు వదిలి వైజాగ్ వచ్చేసింది. మహారాణిపేట రోడ్లపై ఒంటరిగా తిరుగుతుండగా, అక్కడి మహిళా పోలీస్ కానిస్టేబుల్ గాయత్రి జ్యోతిశ్రీని గమనించి వివరాలు తెలుసుకుని టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని నిరాశ్రయుల వసతిగృహానికి తీసుకురావడంతో ఆశ్రయం కల్పించినట్టు వాసు చెప్పారు.



జ్యోతిశ్రీకి ఆశ్రయం కల్పిస్తున్న వాసు

రాఖీ దుకాణాలు కిటకిట


రాఖీ దుకాణాల వద్ద కొనుగోలుదారుల సందడి

అక్కయ్యపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ళ పండగ రాఖీ పౌర్ణమి. ఈ పండుగకు రాఖీలు కట్టేందుకు అక్కాచెల్లెళ్లు సంసిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాఖీలు కొనుగోలు చేసేందుకు యువత తరలి రావడంత దుకాణాల వద సందడి నెలకొంది. అన్నలు, తమ్ముళ్ళ సుఖ శాంతులు, ఆయురారోగ్యాలతో జీవితాంతం సుఖంగా ఉండాలనే ఉద్దేశంతోనే అక్కాచెల్లెలు రాఖీలు కడుతున్నారు. అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, నరసింహనగర్, రైల్వే న్యూ కాలనీ, దొండపర్తి ప్రాంతాల్లో రాఖీల విక్రయం జోరుగా సాగుతోంది. ఈ షాపుల్లో వివిధ రాఖీలను, వివిధ ధరలకు విక్రయిస్తున్నారు.

జగదల్‌పూర్ స్టేషన్‌లో డీఆర్ఎం తనిఖీలు


రైల్వే అధికారులతో మాట్లాడుతున్న డీఆర్ఎం లలిత్ బొహ్రా

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వాల్తేరు డివిజన్ పరిధిలోని జగదల్‌పూర్ స్టేషన్‌లో డీఆర్ఎం లలిత్ బొహ్రా శుక్రవారం పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల మౌలిక సదుపాయాలు, భద్రత నిర్వహణతో పాటు జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే పార్శిల్ కార్యాలయం, బుకింగ్ ఆఫీసు, క్రూ లాబీ, వెయిటింగ్ హాల్స్, స్టేషన్ మాస్టర్ ప్యానెల్ రూమ్, పార్కింగ్ ప్రాంతాలలో సౌకర్యాల నిర్వహణను తనిఖీ చేశారు. సిబ్బంది, ప్రయాణికుల మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులతో చర్చించారు. అలాగే సిబ్బంది వసతిగృహాలు, ఆర్పీఎఫ్ బ్యారక్, గూడ్స్ షెడ్‌లలో సౌకర్యాల కల్పనపై నేరుగా సిబ్బందితో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పేలుడుపై దర్యాప్తు

... 5వ పేజీ తరువాయి

ఫైబెల్ పీటర్ అలియాస్ శ్రీనివాస్, ముత్యాలనాయుడు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం వారి కుటుంబీకులకు అందజేశారు. ఇక ఈ ఘటనలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ముగ్గురి పరిస్థితి విషమంగానే ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు.

సొంతంగా వెల్డింగ్ షాపు పెట్టుకొని మరికొందరికి ఉపాధి కల్పిస్తూ సంతోషంగా ఉన్నామని, భగవంతుడు ఈ విధంగా అన్యాయం చేస్తాడని అనుకోలేదని గణేష్ భార్య సుధా మార్చురీ వద్ద భోరున విలపించింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనలో చనిపోయిన చింతకాయల ముత్యాలు కుటుంబం బుక్కా వీధిలోనే నివాసం ఉంటున్నది. ముత్యాలుకు భార్య (ప్రమీల), ఇద్దరు కుమారులు ఉన్నారు.

సెప్టెంబరు 5న డీఎస్ఎన్ఎల్‌యూ 12వ స్నాతకోత్సవం

సబ్బవరం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం సెప్టెంబరు 5వ తేదీన నిర్వహించనున్నట్టు వర్సిటీ వీసీ, ప్రొఫెసర్ డి సూర్యప్రకాశరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజు 8, 9, 10, 11వ స్నాతకోత్సవాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా సంవత్సరాల్లో కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులందరికీ ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రదానం చేస్తామన్నారు. డిగ్రీలు అందుకునేందుకు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించి తెలుసుకోవాలని వీసీ సూచించారు.

విశాఖ-భోగాపురం మధ్య 4 థీమ్ టౌన్‌షిప్‌లు

... 5వ పేజీ తరువాయి

వస్తాయి. ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపడతారు.

5 లక్షల మందికి ఉపాధి లక్ష్యంగా...

ఈ నాలుగు థీమ్ బేస్డ్ టౌన్‌షిప్‌ల ద్వారా ఐదు లక్షల నుంచి ఆరు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్‌లు తెలిపారు. ఈ ప్రాజెక్టులను పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపడతామని, వీటికి డిజైన్లు తయారు చేయడానికి ఆర్కిటెక్టులను ఆహ్వానిస్తూ ప్రకటన కూడా జారీ చేశామన్నారు.

స్టాండింగ్ కమిటీలో ఒక స్థానం కోల్పోవడంపై లోకేశ్ సీరియస్

... 5వ పేజీ తరువాయి

మేయర్, ఇద్దరు ఎమ్మెల్యేలు చూస్తున్నారని తాము కొంత నిర్లిప్తతతో ఉన్నాం తప్ప మరొకటి కాదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

జీవీఎంసీలో కార్పొరేటర్లు అసంతృప్తిగా ఉండడానికి నగరంలో పార్టీ కీలక నేతలు కారణమని మరో నేత వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి వచ్చిన కార్పొరేటర్లను కనీసం పట్టించుకోకపోవడంతో వారిలో కొందరు ఈ ఎన్నికల్లో వ్యతిరేకంగా పనిచేశారని అనుమానం వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఒకరిద్దరు ఎమ్మెల్యేల ప్రవర్తన ఇందుకు కారణమనే వాదన ఉందని వివరించారు. ఇటీవల కార్పొరేటర్లు సూచించిన పనులను జీవీఎంసీ అధికారులు మంజూరుచేస్తే ఒక ప్రజా ప్రతినిధి అభ్యంతరం వ్యక్తం చేయడంపై కొందరు కార్పొరేటర్లు అసంతృప్తితో ఉన్నారని, బహుశా ఇది కూడా ఓటమికి కారణం కావచ్చునని పేర్కొన్నారు. చివరగా లోకేశ్ మాట్లాడుతూ ఓటమికి గల కారణాలు విశ్లేషిస్తూ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో నివేదిక తయారుచేసి లోకేశ్‌తోపాటు సీఎంకు పంపాలని నిర్ణయించారు. బహుశా ఒకటి, రెండు రోజుల్లో నివేదిక పంపనున్నారు.

సంక్షేమ హాస్టళ్లకు ర్యాంకులు

... 5వ పేజీ తరువాయి

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహణకు నాలుగు, ఆరోగ్య పరీక్షల నిర్వహణకు నాలుగు, పీ4 ప్రోగ్రామ్‌లో భాగంగా స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాల నిర్వహణ, వనరుల సమీకరణకు మరో నాలుగు మార్కులు, క్రమశిక్షణ, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినందుకు ఆరు, టెక్నాలజీ అప్‌గ్రేడేషన్, ఇన్నోవేషన్‌కు నాలుగు, హాస్టళ్లపై పత్రికల్లో వచ్చే కథనాలకు అధికారుల వివరణకు రెండు మార్కులను కేటాయించారు. ఆరు అంశాల్లో సాధించిన మార్కులను బట్టి హాస్టళ్లకు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు ప్రకటించనున్నారు.

వందలాది మంది విద్యార్థులు

జిల్లాలోని బీసీ, సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన వసతి గృహల్లో వందలాది మంది విద్యార్థులు ఉన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 23 హాస్టళ్లు ఉన్నాయి. ఇందులో ఎనిమిది ప్రీ మెట్రిక్, మరో 15 పోస్టు మెట్రిక్ హాస్టళ్లు. వీటిలో 1,720 సీట్లు ఉండగా, ప్రస్తుతం 1011 మంది విద్యార్థులు ఉన్నారు. మరో 509 ఖాళీలు ఉన్నాయి. డిగ్రీ ప్రవేశాలు పూర్తయ్యే నాటికి సీట్లన్నీ భర్తీ అవుతాయని అధికారులు చెబుతున్నారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ పరిధిలో 12 ప్రీ మెట్రిక్, 16 పోస్టు మెట్రిక్ హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో 1,800 సీట్లు ఉండగా, ఇప్పటికే 1644 మంది విద్యార్థులు ఉన్నారు. మరో 156 మాత్రమే ఖాళీ ఉన్నాయి.

వసతి గృహాలకు వలంటీర్లు

ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు రాయడం, చదవడం, లెక్కలు చేయడం వంటివి నేర్పించేందుకు వలంటీర్లను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో ప్రీ మెట్రిక్ హాస్టల్‌కు ఒక్కో వలంటీర్‌ను నియమించ నున్నారు. రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనాన్ని చెల్లించనున్నారు.

పోటీతత్వంతో మెరుగైన ఫలితాలు

- కె.రామారావు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్

వసతి గృహాల మధ్య పోటీని పెంచడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. యూనివర్సిటీలు, కాలేజీలకు ఇస్తున్న మాదిరిగానే వసతి గృహాలకు ర్యాంకులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది మెరుగైన ఫలితాల సాధనకు దోహదం చేస్తుంది. ఇది హాస్టల్‌కు ర్యాంకు అనడం కంటే వార్డెన్‌కు ఇచ్చే ర్యాంకుగా భావించాల్సి ఉంటుంది. వార్డెన్లు అంకితభావంతో పనిచేసి మంచి ఫలితాలను సాధించి పేరు పొందేందుకు ఇది ఉపకరిస్తుంది.

అణ్వాయుధాల నిర్మూలనపై సదస్సు రేపు

డాబాగార్డెన్స్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అణ్వాయుధాల (అణుబాంబు) నిర్మూలనపై ఈనెల 10న ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌బీ కళాశాలలో సదస్సు నిర్వహించనున్నట్టు చైర్మన్ నరవ ప్రకాశరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెండో ప్రపంచ యుద్ధం లో హిరోషియా, నాగసాకి నగరాలపై అణుబాంబుల ప్రయోగం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని, కొన్నేళ్ల పాటు ఆ రెండు నగరాలు కోలుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రపంచ శాంతిని కోరుతూ సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు.

పట్ట పగలు వెలుగుతున్న వీధి లైట్లు


సెబాస్టియన్ కాలనీలో పగలు వెలుగుతున్న లైట్లు

జ్ఞానాపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 41వ వార్డు పరిధిలోని జ్ఞానాపురం ప్రాంతంలో ఉన్న సెబాస్టియన్ కాలనీలో రాత్రి, పగలు తేడా లేకుండా వీధి లైట్లు వెలుగుతున్నాయి. ఒకవైపు విద్యుత్ ఆదా గురించి చెబుతున్న అధికారులే విద్యుత్ దుబారా అవుతున్నా.. పట్టించుకోవడం లేదు. వారం రోజులుగా వీధి లైట్లు నిత్యం వెలుగుతూనే ఉన్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

'శ్రమించేవారికే ఫలితం అందాలి'

సీతంపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : శ్రమించే వారికే ఫలితం అందాలని, శ్రమించని వారికి ఆ హక్కు లేదని జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు వి. బ్రహ్మారెడ్డి అన్నారు. సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రజల న్యాయం ఐక్యత కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ద్వారకానగర్‌లో ఉన్న పౌర గ్రంథాలయంలో జన విజ్ఞాన వేదిక, ఓపీఎసీ సంయుక్త ఆధ్వర్యంలో భావ తరంగం వైజాగ్ 2025 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి కావలసిన న్యాయం ఐక్యత అన్న అంశంపై మాట్లాడారు. జనంలో విజ్ఞానాన్ని కలిగించడానికి జన విజ్ఞాన వేదిక ఏర్పాటు చేశామన్నారు. సైన్స్, రాజ్యాంగం ఆధారంగా జన విజ్ఞాన వేదిక పని చేస్తుందని చెప్పారు. సైన్స్‌ను వివిధ కళారూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం నాగార్జున యూనివర్శిటీ మాజీ వీసీ ఆచార్య వి. బాలమోహన్‌దాస్ గాంధేయవాదం, రాజకీయ ప్రాధాన్యత అన్న అంశంపై మాట్లాడారు. మహాత్మా గాంధీజీ భావాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. గాంధీజీ మీద రెండు పుస్తకాలు రాశానని, 175 కథలు రాశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓపీఎసీ వ్యవస్థాపకురాలు దండి ప్రియాంక, దామోదం సంజీవయ్య యూనివర్శిటీ మాజీ వీసీ సత్యనారాయణ, ఆదికవి నన్నయ యూనివర్శిటీ మాజీ వీసీ జార్జి విక్టర్, కృష్ణాజీ, పృథ్వీరాజ్, విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం


రాము (ఫైల్‌ఫొటో)

ఆనందపురం,ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలోని గండిగుండం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందినట్టు సీఐ చింతా వాసు నాయుడు తెలిపారు. గండిగుండం గ్రామానికి చెందిన మదపాడ రాము (60) జాతీయ రహదారి దాటుతుండగా పెందుర్తి నుంచి ఆనందపురం వైపు వచ్చిన గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొంది. రాము తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

వైసీపీ హయాంలో పంచాయతీలు నిర్వీర్యం

- 15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లింపు
- ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్


మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

డాబాగార్డెన్స్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా పంపిన నిధులను వైసీపీ ప్రభుత్వం సర్పంచుల ఖాతాల్లో జమ చేయకుండా సుమారు 8669 కోట్ల రూపాయలను దారి మళ్లించి పంచాయతీల వ్యవస్థను భ్రష్టు పట్టించిందని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడత నిధులు 1000 కోట్ల రూపాయలను సర్పంచుల ఖాతాలో జమ చేశారన్నారు. అలాగే 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా కేంద్రం పంపిన రూ. 991 కోట్లను కూడా సర్పంచుల ఖాతాలో జమ చేశారని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడత నిధులు రూ.1120 కోట్లు కూడా విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీముత్యాలరావు, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వినోద్‌రాజు, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, ఉపాధ్యక్షుడు వానపల్లి ముత్యాలరావు, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్ పాల్గొన్నారు.


కన్యకాపరమేశ్వరి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం


అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి మానవేంద్రనాథ్‌రాయ్

ఆలయాల్లో శ్రావణ సందడి

మహారాణిపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణ మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తెల్లవారుజామున అమ్మవారి మూలవిరాట్‌కు 108 సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం 108 బంగారు పుష్పాలతో నివేదన చేసి, పట్టు వస్త్రాలతో అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. ఆలయ ఆవరణలో 300 మంది మహిళలతో వరలక్ష్మీ పూజలు, సామూహిక లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆరిశెట్టి దివాకర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. కాగా గుజరాత్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షుడు దినకర్ స్వాగతం పలికారు. అర్చకులు జడ్జి పేరుతో పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.


ధనలక్ష్మీదేవిగా ఉమాదేవి

ధనలక్ష్మీదేవిగా ఉమాదేవి అమ్మవారు

డాబాగార్డెన్స్ : శివరామకృష్ణ ఆలయంలో ఉమాదేవి అమ్మవారిని రూ. 50, రూ. 20 నోట్లతో ధనలక్ష్మీదేవిగా అలంకరించారు. తొలుత ఆలయ అర్చకుడు భార్గవ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు దీపారాధన చేసి సామూహిక లలిత సహస్రనామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాభాయి,సిబ్బంది మన్మథరెడ్డి, గోపి, ఎంవీ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా నిత్య కల్యాణం

సింహాచలం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరలుతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు.



సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



వేంకటేశ్వర ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో వ్రతంలో పాల్గొన్న మహిళలు

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులోని శ్రీవేంకటేశ్వర ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం సామూహిక శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా నిర్వహించారు. సమీప ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తుల సమక్షంలో వ్రత కథనంతో వేద మంత్రాల మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజల అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు.

రూ.39 లక్షలతో వంతెన విస్తరణ పనులు

- రెండో సెక్టరు నుంచి ఆరో సెక్టరును కలిపే ప్రాంతంలో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు
- ఫలించనున్న ఏళ్ల నాటి కల



విస్తరణ చేపట్టనున్న వంతెన ప్రాంతం

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : గ్రేటర్ విశాఖ 18వ వార్డులోని ఎంవీపీ కాలనీలో ఓ ఇరుకైన వంతెన వద్ద ప్రయాణికుల కష్టాలు కొద్ది రోజుల్లో తీరనున్నాయి. ఈ వంతెన విస్తరణను త్వరలో చేపట్టనున్నారు. ఇది ఎన్నాళ్ల నుంచి ఉన్న డిమాండ్. ఇన్నాళ్లూ అధికారగణం, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. ఎంవీపీ కాలనీలోని రెండు, ఆరు సెక్టర్లను విడదీసే విధంగా గెడ్డ ప్రవహిస్తోంది. ముడసర్లోవ నుంచి, హనుమంతువాక మీదుగా గెడ్డ ప్రవహిస్తూ ఎంవీపీలోని పలు సెక్టర్ల నుంచి సముద్రంలోకి కలుస్తోంది. పలు చోట్ల వంతెనలు వెడల్పుగానే ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలో మాత్రం వంతెన ఇరుగ్గా ఉంటుంది. నిర్మాణంలో నాలుగు మీటర్ల వెడల్పు ఉన్నా, ఇటూ అటూ రక్షణ గోడల వల్ల రహదారి ఇరుకైంది. ఒకేసారి రెండు ఆటోలు ఎదురెదురుగా వస్తే ఒకటి వంతెన చివరి భాగంలో నిలిచిపోవాల్సిందే. వంతెనకు ఓ వైపు రెండో సెక్టరు ఉంటుంది. సరిగ్గా ఇక్కడి వరకూ ఎంవీపీ క్యాన్సర్ ఆస్పత్రి నుంచి, అలాగే వెంకోజీపాలెం వైపు ఉన్న ప్రధాన రహదారి నుంచి విశాలమైన రహదారి ఉంది. కాస్తా భారీ వాహనాలు ఏవి వచ్చినా, ఈ వంతెన మీదుగా వెళ్లే అవకాశాలు లేవు. దీంతో వెనక్కు వెళ్లి మరో దారి వెతుక్కోవాల్సి ఉండేది. తాజా విస్తరణతో ఈ కష్టాలన్నీ తీరే అవకాశం ఉంది.

కార్పొరేటరు గొలగాని మంగవేణి వినతి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చొరవతో ఎట్టకేలకు ఈ వంతెన విస్తరణకు జీవీఎంసీ రూ.39 లక్షలు మంజూరు చేసింది. ఇటీవలే విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. కొద్ది రోజుల్లోనే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న వంతెన పద్నాలుగు అడుగుల పొడవు, పన్నెండు అడుగుల వెడల్పు ఉందని, తాజాగా మరో పన్నెండు అడుగులతో విస్తరించనున్నట్టు జీవీఎంసీ సహాయ ఇంజనీరు అప్పలనాయుడు తెలిపారు. అప్పుడు వంతెన సుమారు 24 అడుగుల వెడల్పు ఉంటుందన్నారు. మూడు నుంచి, నాలుగు నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.

రాఖీ దుకాణాలు కిటకిట

వెంకోజీపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ నేపథ్యంలో శుక్రవారం రాఖీ దుకాణాల వద్ద సందడి నెలకొంది. మహిళలు రాఖీలు కొనుగోలు చేసేందుకు బజార్లకు పెద్ద ఎత్తున తరలి రావడంతో అన్ని ప్రాంతాల్లోని దుకాణాల వద్ద కోలాహలం కనిపించింది. రంగురంగులు... వివిధ డిజైన్లు.. వివిధ ధరల్లో లభించే రాఖీలను కొనుగోలు చేసేందుకు మహిళలు ఎగబడ్డారు. తమ సోదరులకు అందమైన రాఖీని కట్టి వారి అభినందనలు పొందాలని ఆశ పడుతూ మహిళలు ఆతృతతో దుకాణాల వద్ద పోటీపడ్డారు. రాఖీని బట్టి కనీసం రూ.10 నుంచి రూ.200ల వరకు రాఖీలను ఎక్కువగా విక్రయాలు జరిగాయి.

తుంగభద్ర వారియర్స్ జెర్సీ ఆవిష్కరణ

రామ్‌నగర్ ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-4 కోసం తుంగభద్ర వారియర్స్ క్రికెట్ జట్టు కొత్త జెర్సీని శ్రీకాకుళం శాసన సభ్యుడు గోండు శంకరరావు ఆవిష్కరించారు. శుక్రవారం రామ్‌నగర్‌లోని హోటల్ గ్రీన్‌పార్కులో తుంగభద్ర క్రికెట్ టీమ్ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు జ్యోతి ప్రజ్వలన చేసి జెర్సీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్-4లో స్థానిక క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తు వారిలో ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వారియర్స్ యజమాని శేషకుమార్ సిదార్ధ మురకొండ కోచ్ ఏజీ ప్రదీప్ కెప్టెన్ మహీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు

- ఇళ్లల్లో వరలక్ష్మీవ్రతాలు
- ఆలయాల్లో ప్రత్యేక ఆరాధనలు



హెచ్‌బీ కాలనీ గాయత్రి దేవి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు



కొత్త వెంకోజీపాలెం రాజరాజేశ్వరి ఆలయంలో మహిళల పూజలు

వెంకోజీపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం కొత్తవెంకోజీపాలెంలోని శ్రీరామానంద ఆశ్రమం గౌరీ జ్ఞానలింగేశ్వరాలయ దేవస్థానంలోని వేంచేసి ఉన్న రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునే మహిళలు నిద్ర మేల్కొని వివిధ వంటలను తయారుచేసుకుని, పలు కంఠాభరణాలు, పిండి వంటలు చేసి ఇళ్లలో వరలక్ష్మీదేవి వ్రతాన్ని నిర్వహించారు. సాయంత్రం ఆలయానికిచేరుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రధానార్చకులు ప్రకాశ్‌శర్మ, సుబ్రహ్మణ్య శాస్త్రి, భాస్కర్ శర్మలు మహిళల గోత్ర నామాలతో అర్చనలు చేసి,కుంకుమాభిషేకాన్ని చేశారు. భక్తిశ్రద్ధలతో మహిళలంతా అమ్మవారిని కొలిచారు.



హెచ్‌బీకాలనీ సంజయ్‌గాంధీ కాలనీలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి

హెచ్‌బీ కాలనీ గాయత్రి ఆలయంలో..

హెచ్‌బీ కాలనీలోని బహుముఖ గాయత్రి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సాయంత్రం లలితా సహస్రనామాలను మహిళలు పఠించారు. గాయత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మంత్రాలను జపించారు. ఆలయ అర్చకులు వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

సంజయ్‌గాంధీ కాలనీ కనకదుర్గ ఆలయంలో...

గ్రేటర్ పరిధిలోని 16వ వార్డు సంజయ్‌గాంధీ కాలనీ కనకదుర్గా అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రావణ లక్ష్మి పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలంతా తమ ఇళ్లల్లో పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ అమ్మవారి వ్రతాన్ని చేసుకొని ఆలయానికి వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమలను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ పుష్పాలతో అలంకరించారు. ఆలయ అర్చకుడు వెంకటరావుశర్మ భక్తుల గోత్ర నామాలతో అభిషేకాలు, అర్చనలు జరిపారు. అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చన జరిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సిరిశెట్టి నారాయణరావు, మురళి, సూర్యనారాయణ, సుందరరావు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవ, పరిసర ప్రాంతాల్లో శ్రావణ శుక్రవారం సందడి కనిపించింది. మహిళలు వేకుల జామునే మేల్కొని ఇళ్లల్లో వరలక్ష్మీదేవి పూజలు చేశారు. అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన పాయసాన్నాలు నివేదన చేశారు. వివిధ రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఆరిలోవ పాత డెయిరీ ఫారం వెటర్నరీ కాలనీలో ఉన్న నూకమాంబ అమ్మవారి ఆలయంలో పలువురు మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజలో పాల్గొన్నారు. వేద పండితులు ఉదయ శర్మ వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య పూజలు జరిగాయి.



పూజలు అందుకుంటున్న పాత డెయిరీ ఫారం వద్ద నూకమాంబ

ప్రజా ప్రతినిధులు, అధికారులకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు



దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు రాఖీలు కడుతున్న బ్రహ్మకుమారీలు

మద్దిలపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆత్మీయ అనురాగాలకు చిహ్నం రాఖీ పండు అని ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. శివాజీపాలెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వంశీకృష్ణకు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. మౌంట్ అబూలోని బ్రహ్మకుమారి సంస్థ ప్రధాన కార్యాలయంలో అక్టోబర్‌లో నిర్వహించే వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏటా సోదరీమణులు బ్రహ్మకుమారీలు తనకు రాఖీ కడుతూ చూపించే ఆత్మీయత మరిచిపోలేనిదన్నారు. అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలక ప్రతీక గా జరుపుకునే రాఖీ పౌర్ణమి అందరూ నిర్వహించుకొని మానవ సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు.

వీఎంఆర్డీఏ చైర్మన్‌కు..

సిరిపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రక్షాబంధన్ వేడు పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్‌కు తిలకం పెట్టి రాఖీ కట్టారు .శుక్రవారం వీఎంఆర్డీఏ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఈ వేడుకలను జరిపారు. బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు రూపవతి, పావని, స్మిత, అర్చన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ రక్షా బంధన్ వేడుక సోదరుడు-సోదరి సంబంధాన్ని గౌరవిస్తుందన్నారు.రక్షాబంధన్ అనేది సోదరి సోదరుల మధ్య మాత్రమే కాకుండా ఆధ్యాత్మికంగా స్నేహపూర్వకంగా, సామాజికంగా కూడా రక్షణకు చిహ్నమని పేర్కొన్నారు.



వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌కు రాఖీ కడుతున్న దృశ్యం

జీవీఎంసీ కమిషనర్‌కు..

వెంకోజీపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : రక్షాబంధన్ సందర్భంగా మహారాణిపేట బ్రహ్మకుమారీల మెడిటేషన్ సెంటర్ అధినేత బ్రహ్మకుమారీ సిస్టర్ శివలీల జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో కమిషనర్ కేతన్ గార్గ్‌కు రాఖీను కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



జీవీఎంసీ కమిషనర్‌కు రాఖీ కడుతున్న సిస్టర్ శివలీల

దళిత యువకుడిపై దాడి హేయం

- సమన్వయ లోపంతోనే స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఒక సీటు కోల్పోయాం
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



మాట్లాడుతున్న గండి బాబ్జీ

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో దళిత యువకుడిని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుయాయులు అమానుషంగా బంధించి కొట్టడం అత్యంత హేయమైన చర్య అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి అన్నారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత యువకుడిపై దాడి చ చేసిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నిత్యం వేదాలు వల్లించే కరుణాకరణ రెడ్డి ఇటువంటి దురాగతాలకు పాల్పడడం శోచనీయమన్నారు. అధికారం కోల్పోయి ఏడాదైనా వైసీపీ నేతలు ఇంకా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలే తప్పా ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పదిలో ఒక సీటు కోల్పోవడానికి సమన్వయ లోపమే కారణమని ఆయన వ్యాఖ్యానించారు. మేయర్, ఇద్దరు ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలను పర్యవేక్షించారని, పది స్థానాలు గెలుస్తామని ఆశించారని, అయితే ఎక్కడో జరిగిన లోపం వల్ల ఒక సీటును కోల్పోవడం బాధాకరమన్నారు. ఇందుకు తామంతా బాధ్యులమేనని బాబ్జి అంగీకరించారు. దీనిపై విశ్లేషణ చేస్తున్నామని పేర్కొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల అడ్డాగా శ్రీకాంత్‌నగర్

- ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నిలుపుతుండడంతో ఆకతాయిలు చేరి అల్లరి



శ్రీకాంత్‌నగర్‌లో ప్రైవేటు ట్రావెల్స్ నిలిపే ప్రాంతం

ఆరిలోవ, జూలై 25 (ఆంధ్రజ్యోతి) : స్థానిక శ్రీకాంత్ నగర్ లే అవుట్‌లో పలు ప్రైవేటు ట్రావెల్స్ కంపెనీలకు చెందిన బస్సులు పార్కింగ్ చేస్తుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఒక వ్యక్తి బస్సుల నిర్వాహకుల నుంచి కొంత మొత్తం వసూలు చేస్తుంటాడు. ఆయనకు కూడా ట్రావెల్స్ కంపెనీ ఉన్నందున ఆయన వాహనాలతో పాటు ఇతర బస్సులు కూడా ఇక్కడ పార్కింగ్ చేస్తున్నారు.

ఈ విధంగా ఈ పాంతంలో రోజూ సుమారు 50 వరకు బస్సులు పార్కింగ్ చేస్తున్నారు. ఈ బస్సులన్నింటినీ వాటర్‌తో శుభ్రం చేయుటకు అనువుగా ఉండడం వల్ల ఇక్కడ వాహనాలను నిలిపి వాటిని వాషింగ్ చేస్తుంటారు. దీంతో రోడ్డు బురద మయంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ పార్కింగ్ ప్రదేశంలో బస్సులు ఉండడంతో చాటుగా ఉండడం వల్ల గంజాయి బ్యాచీలు, ఆకతాయిలు చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. కాబట్టి ఈ ప్రాంతంపై పోలీసుల దృష్టి సారించి ప్రశాంతత నెలకొల్పాలని కోరుతున్నారు.

హైస్కూలు ఆవరణలో మందుబాబుల ఆగడాలు

- చీకటి పడితే చాలు ప్రధాన గేటు వద్దకు చేరి మద్యం సేవనం
- మద్యం మత్తులో సీసాలు పగుల గొడుతుండడంతో విద్యార్థులు, పాదచారులకు తప్పని ఇబ్బందులు



తోటగరువు హైస్కూలు గేటు సమీపంలో పడి ఉన్న ఖాళీ మద్యం సీసాలు, గాజు పెంకులు

ఆరిలోవ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : తోటగరువు జిల్లా పరిషత్తు హైస్కూలు ప్రాంతం మందుబాబులకు అడ్డాగా మారింది. చీకటి పడితే చయాలు హైస్కూలు గేటు సమీపంలో మందుబాబులు ఈ ప్రాంతానికి చేరుకొని యథేచ్ఛగా మద్యం తాగుతుంటారు. తాగిన తర్వాత ఖాళీ మద్యం సీసాలను అది స్కూలు అన్న స్పృహ లేకుండా అక్కడ వేస్తుంటారు. కొందరైతే తాగిన మత్తులో ఏం చేస్తున్నారో అన్న విచక్షణ లేకుండా సీసాలను నేలకేసి కొట్టడంతో అవి పగిలిపోయి గాజుపెంకులు చెల్లాచెదురుగా పడుతుంటాయి. ఉదయం స్కూలు వచ్చే విద్యార్థులు, అటుగా రాకపోకలు సాగించే వారి కాళ్లకు గాజుపెంకులు గుచ్చుకొని గాయాల పాలవుతున్నారు.

ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్కూలు ఆవరణలో తాగుబోతుల ఆగడాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సినిమా గైడ్

- **సార్, మేడమ్** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **కింగ్డమ్** : జగదాంబ
- **సన్ ఆఫ్ సర్దార్** : రమాదేవి
- **మహావతార్ నరసింహ** : సంగం, కిన్నెర, వెంకటేశ్వర-1, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)
- **హరిహర వీరమల్లు** : శారద, మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీకాంతి, సౌజన్య, సుకన్య (గోపాలపట్నం), మౌర్య, నటరాజ్ (పెందుర్తి). మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకన్య, కన్య, హెవెన్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 46, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 36, బెండకాయలు 32, పచ్చిమిర్చి 60, కాకరకాయలు 28, బీరకాయలు 30, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 18, క్యారెట్ 32, దొండకాయలు 34, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)10, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 70, బరబాటి 22, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 75, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 74, కీరదోస 32, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 34, చిలగడదుంపలు 44, కంద 42, దేముడు చిక్కుడు 90, గోరు చిక్కుడు 38, కూర పెండలం 26, బ్రకోలి 45, పనస పొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 80, బూడిద గుమ్మడి కాయ 20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 36, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	85
లైవ్ ధర	105
విత్ స్కిన్	180
స్కిన్‌లెస్	190

సీఎంఆర్‌ఎఫ్ మంజూరు పత్రాలు అందజేత



సీఎంఆర్‌ఎఫ్ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులకు సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అందజేశారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీటిని అందించారు. పెదజాలారి పేటకు చెందిన చింతపల్లి పద్మకు రూ.50 వేలు, సురకల గురమ్మకు రూ. 50 వేలు, కంటుముట్చి శ్యామలకు రూ. 50 వేలు, లాసన్స్‌బే కాలనీకి చెందిన చింతపల్లి జ్యోతికి రూ.50 వేలు చొప్పున మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, అతని తనయుడు, టీడీపీ యువనేత ప్రతాప్‌రుద్ర బాధితులకు అందించారు.

కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గొలగాని మంగవేణి, బాపిరాజు, తెడ్డురాజు, కాళ్ల శంకర్, గేదెల లావణ్య, నక్క కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

వేపగుంటలో దారి దోపిడీ

- రూ. 50 వేలు అపహరించుకుపోయిన గుర్తుతెలియని వ్యక్తులు



వేపగుంటలో విచారణ చేస్తున్న పోలీసులు

పెందుర్తి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వేపగుంట అప్పలనర్సయ్య కాలనీలో ఒంటరిగా వస్తున్న వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కాపుగాసి రూ.50వేల నగదును దోచుకున్నా సంఘటన జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... దయ్యాల శ్రీనివాస్(35) అనే వ్యక్తి నాయుడుతోటలోని ఓ పండ్ల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఎప్పటిలానే గురువారం రాత్రి పని పూర్తిచేసుకుని ఇంటికి వస్తుండగా గుర్తుతెలియాని వ్యక్తులు ఇతనిపై దాడిచేసి నగదును దోచుకున్నారు. ఈ క్రమంలో శ్రీనివాస్‌పై పిడిగుద్దులతో మూకుమ్మడిగా దాడి చేశారు. కొద్ది సేపటికి అతను తేరుకుని ఇంటికి చేరుకున్నాడు. వైద్యం నిమిత్తం శుక్రవారం కేజీహెచ్‌లో జాయిన్ అయ్యాడు.

అనంతరం పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. క్రైమ్ ఎస్ఐ సూరిబాబు పర్యవేక్షణలో హెచ్‌సీ నాగరాజు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని, సమీపంలో గల సీసీ కెమెరాలు పరిశీలించి ఆధారాలు సేకరణ చేపట్టారు. ఈ దాడి గురించి స్థానికులను ఆరా తీస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆధారాలు లభించిన అనంతరం దుండగులను పట్టుకుంటామన్నారు.

రాయలసీమను ప్రత్యేక రాష్ట్రం చేయాలి

రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ ప్రెసిడెంట్ డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి



మాట్లాడుతున్న డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్రాన్ని 2029లోగా ప్రకటించా లని రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ ప్రెసిడెంట్ డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశా రు. శుక్రవారం ఉదయం నగరంలోని ఒక హోటల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ నుంచి ఎంతోమంది ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ ఆ ప్రాంతం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌తో ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ క్రమంలోనే విశాఖలో ఉన్న రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రముఖులను కలిసేందుకు వచ్చినట్టు వెల్లడించారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో రాజధాని పెట్టాల్సి ఉందని, కానీ...హైదరాబాద్‌ను చేశారన్నారు. మళ్లీ ఇప్పుడు అమరావతిని రాజధాని చేశారన్నారు. మరో నాలుగేళ్లలో రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా గానీ, కేంద్ర పాలిత ప్రాంతంగా గానీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అన్ని పార్టీల మద్దతును తాను కూడగట్టే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయకపోతే తాను ప్రాణత్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు.

నేడు శాంతిధామంలో రక్షా బంధన్ వేడుకలు

మురళీనగర్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) ; జీవీఎంసీ 50వ వార్డు పరిధిలోని మురళీనగర్ బ్రహ్మకుమారీ శాంతిధామంలో శనివారం ఉదయం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించనున్నట్టు శాంతి ధామం ఇన్‌చార్జి బీకే .అపరంజి తెలిపారు. ఉదయం ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనల మధ్య అన్నదమ్ముల ఆత్మీయ బంధాన్ని తెలియజేస్తూ బ్రహ్మకుమారీలు రాజకీయ ప్రముఖుల నుంచి స్థానిక సేవా సంస్థల ప్రతినిధుల వరకు రక్షా బంధనాల్ని కట్టే కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలియజేశారు. స్థానికులు, విద్యార్థులు సహా కాలనీ వాసులు హాజరయ్యే కార్యక్రమం వేడుకగా జరపనున్నట్టు పేర్కొన్నారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు

మాధవధార, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) ; శ్రావణ మాసం మూడో శుక్రవారాన్ని పురస్కరించుకొని మురళీనగర్ ప్రాంతంలోని ఆలయాల్లో వరలక్ష్మీ వ్రత వేడుకల్ని ఘనంగా జరిపారు. గ్రేటర్ విశాఖ 51వ వార్డు సీతన్నగార్డెన్స్‌లోని శ్రీకనకమహాలక్ష్మీ దేవాలయం, 50వ వార్డు మురళీనగర్ హైస్కూలు సమీపంలోని గాయత్రీదేవి సన్నిధిలో శ్రావణ శుక్రవార అలంకారంలో పూజాధికాలు చేపట్టారు. బర్మాక్యాంపు శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆలయ అర్చకుడు బుచ్చిబాబుశర్మ అధ్వర్యంలో శ్రావణ మాస ఆరాధనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. నివాసిత కాలనీల్లో పండుగ సందర్భంగా ప్రత్యేక శోభ నెలకొంది.

సెంచరీతో శివమెత్తిన రైల్వే స్పోర్ట్సు ఆఫీసర్ హరినాథ్


శివనాథ్

విశాఖపట్నం, స్పోర్ట్సు, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వాల్తేరు రైల్వే క్రికెట్ గ్రౌండ్‌లో శుక్రవారం బిగ్‌మెన్ క్రికెట్ క్లబ్‌తో జరిగిన మ్యాచ్‌లో డీఆర్ఎం వాల్తేరు ఎలెవెన్ ఓపెనర్, కెప్టెన్ హరినాథ్ సెంచరీతో (104) శివమెత్తాడు. బిగ్‌మేన్ బౌలర్లపై విరుచుకుపడి కేవలం 60 బంతుల్లో 18 బౌండరీలతో 104 పరుగులు చేశాడు. టాస్ గెలిచి తొలి బ్యాటింగ్ చేసిన డీఆర్ఎం ఎలెవెన్ 19.5 ఓవర్లలో 156 పరుగులు చేసింది. జట్టులో డీవీఎం (23), ఎస్.గణేష్ (14) మినహా మిగిలిన వారు విఫలమయ్యారు. బిగ్‌మెన్ బౌలర్లలో రవికిరణ్, తేజ చెరో మూడు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసి బిగ్‌మెన్ క్రికెట్ క్లబ్‌లో సంతోష్‌కుమార్, జైన్ రాణించి జట్టును ముందుకు నడిపించారు.

అసంపూర్తి పనులతో అవస్థలు


కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

కంచరపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 54వ వార్డు పరిధి ఇండస్ట్రియల్ ఎస్టేట్ సూర్యనగర్ నుంచి ప్రభుత్వ ఐటీఐ మార్గం గుండా వెళ్లే ప్రధాన కాలువ శిథిలం కావడంతో పూడికలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ఇక్కడ కాలువకు నాలుగు నెలల క్రితం అభివృద్ధి పనుల పేరుతో మరమ్మతులు చేపట్టారు. పనులు కాలువ పొడవులో కొంతదూరం మాత్రమే పూర్తిచేశారు. ఉపాధి కార్యాలయం నుంచి పాత ఐటీఐ జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వరకు కాలువకు ఎటువంటి మరమ్మతులు చేయలేదు. కాలువలో పూడికలు పేరుకుపోయి మురుగు నీరు ప్రవహించలేని స్థితిలో ఉండడంతో దోమలతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి పూర్తిస్థాయిలో ప్రధాన కాలువకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఆదమరిస్తే ప్రమాదం


అల్లిపురం రైల్వే రిజర్వేషన్ కేంద్రం వద్ద గొయ్యి

అల్లిపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): అల్లిపురం రైల్వే రిజర్వేషన్ కేంద్రం కూడలి వద్ద ప్రమాదకరంగా గొయ్యి ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు. ఈ ప్రాంతంలో ఏడాది క్రితం కల్వర్టు మరమ్మతు కోసం గొయ్యిని తవ్వి వదిలేశారు. గొయ్యికి ఎదురుగా ఉన్న కాలువలో యువకుడు పడి మృతిచెందడం, 'ఆంధ్రజ్యోతి'లో కథనం రావడంతో కాలువపై గేట్లు ఏర్పాటు చేశారు. కానీ ఈ గొయ్యి చుట్టూ పలకలు పేర్చి జీవీఎంసీ సిబ్బంది అలానే వదిలేశారు. ఇప్పుడు అది ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు సూచిస్తున్నారు.

వివాహితకు ఆశ్రయం కల్పించిన ఏయూటీడీ


జ్యోతిశ్రీకి ఆశ్రయం కల్పిస్తున్న వాసు

అక్కయ్యపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కాకినాడకు చెందిన జ్యోతిశ్రీ (27)కి టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని నిరాశ్రయుల వసతిగృహంలో ఆశ్రయం కల్పించినట్టు అసోసియేషన్ ఫర్ అర్బన్ ట్రైబల్ డెవలప్‌మెంట్ (ఏయూటీడీ) కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. జ్యోతిశ్రీకి పెళ్ళయిందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. భర్త రోజూ కొడుతుండడంతో హింస భరించలేక ఇల్లు వదిలి పుట్టింటికి చేరుకొంది. పుట్టింటి వారు మళ్ళీ అత్తారింటికి దిగబెట్టారు. అయితే మళ్ళీ అత్త చాడీలు చెబుతూ తన భర్తతో కలిసి చిత్రహింసలకు పాల్పడుతుండడంతో జ్యోతిశ్రీ ఆ గృహహింసను తట్టుకోలేక ఇల్లు వదిలి వైజాగ్ వచ్చేసింది. మహారాణిపేట రోడ్లపై ఒంటరిగా తిరుగుతుండగా, అక్కడి మహిళా పోలీస్ కానిస్టేబుల్ గాయత్రి జ్యోతిశ్రీని గమనించి వివరాలు తెలుసుకుని టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని నిరాశ్రయుల వసతిగృహానికి తీసుకురావడంతో ఆశ్రయం కల్పించినట్టు వాసు చెప్పారు.

రాఖీ దుకాణాలు కిటకిట


రాఖీ దుకాణాల వద్ద కొనుగోలుదారుల సందడి

అక్కయ్యపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ళ పండగ రాఖీ పౌర్ణమి. ఈ పండుగకు రాఖీలు కట్టేందుకు అక్కాచెల్లెళ్లు సంసిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాఖీలు కొనుగోలు చేసేందుకు యువత తరలి రావడంత దుకాణాల వద సందడి నెలకొంది. అన్నలు, తమ్ముళ్ళు సుఖ శాంతులు, ఆయురారోగ్యాలతో జీవితాంతం సుఖంగా ఉండాలనే ఉద్దేశంతోనే అక్కాచెల్లెలు రాఖీలు కడుతున్నారు. అక్కయ్యపాలెం, తాటిచెట్లపాలెం, నరసింహనగర్, రైల్వే న్యూ కాలనీ, దొండపర్తి ప్రాంతాల్లో రాఖీల విక్రయం జోరుగా సాగుతోంది. ఈ షాపుల్లో వివిధ రాఖీలను, వివిధ ధరలకు విక్రయిస్తున్నారు.

జగదల్‌పూర్ స్టేషన్‌లో డీఆర్ఎం తనిఖీలు


రైల్వే అధికారులతో మాట్లాడుతున్న డీఆర్ఎం లలిత్ బొహ్రా

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వాల్తేరు డివిజన్ పరిధిలోని జగదల్‌పూర్ స్టేషన్‌లో డీఆర్ఎం లలిత్ బొహ్రా శుక్రవారం పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల మౌలిక సదుపాయాలు, భద్రత నిర్వహణతో పాటు జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే పార్శిల్ కార్యాలయం, బుకింగ్ ఆఫీసు, క్రూ లాబీ, వెయిటింగ్ హాల్స్, స్టేషన్ మాస్టర్ ప్యానెల్ రూమ్, పార్కింగ్ ప్రాంతాలలో సౌకర్యాల నిర్వహణను తనిఖీ చేశారు. సిబ్బంది, ప్రయాణికుల మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులతో చర్చించారు. అలాగే సిబ్బంది వసతిగృహాలు, ఆర్పీఎఫ్ బ్యారక్, గూడ్స్ షెడ్‌లలో సౌకర్యాల కల్పనపై నేరుగా సిబ్బందితో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఉపాధి కార్యాలయం రోడ్డు

వెహికల్స్ బోల్తాపడుతుండడంతో వాహన చోదకులకు గాయాలు


రాళ్లు తేలి, గుంతలమయంగా మారిన జిల్లా ఉపాధి కార్యాలయానికి వెళ్లే రోడ్డు

కంచరపాలెం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కార్యాలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గతుకులమయమై రాళ్లుతేలి ఉండడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ జిల్లా ఉపాధి కార్యాలయం బాలికల ఐటీఐ ప్రాంగణంలోని ఒక బ్లాక్‌లో ఉంది. అయితే జిల్లా ఉపాధి కార్యాలయానికి చాలాకాలంగా ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదు. కార్యాలయంలో కనీస వసతులు కూడా అంతంతమాత్రంగానే ఉన్నాయి. ప్రధాన రోడ్డు నుంచి ఉపాధి కార్యాలయం లోపలకు వెళ్లాలంటే రాళ్లపై నడవాల్సి వస్తోంది. గతుకులు, రాళ్లుదేరిన దారిలో వాహనాలు వెళ్లే క్రమంలో బోల్తాపడుతున్నాయి. వర్షం కురిసినప్పుడు ఆ దారిలో నీరు నిలిచిపోయి నడవలేని పరిస్థితి నెలకొంటుంది. ఎన్నోసార్లు వినతులు సమర్పించినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

పేలుడుపై దర్యాప్తు

... 5వ పేజీ తరువాయి

మైఖేల్ పీటర్ అలియాస్ శ్రీనివాస్, ముత్యాలనాయుడు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం వారి కుటుంబీకులకు అందజేశారు. ఇక ఈ ఘటనలో గాయపడి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ముగ్గురి పరిస్థితి విషమంగానే ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు.

సొంతంగా వెల్డింగ్ షాపు పెట్టుకొని మరికొందరికి ఉపాధి కల్పిస్తూ సంతోషంగా ఉన్నామని, భగవంతుడు ఈ విధంగా అన్యాయం చేస్తాడని అనుకోలేదని గణేష్ భార్య సుధా మార్చురీ వద్ద బోరున విలపించింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనలో చనిపోయిన చింతకాయల ముత్యాలు కుటుంబం బుక్కా వీధిలోనే నివాసం ఉంటున్నది. ముత్యాలుకు భార్య (ప్రమీల), ఇద్దరు కుమారులు ఉన్నారు.

సెప్టెంబరు 5న డీఎస్ఎన్ఎల్‌యూ 12వ స్నాతకోత్సవం

సబ్బవరం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సబ్బవరంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవం సెప్టెంబరు 5వ తేదీన నిర్వహించనున్నట్టు వర్సిటీ వీసీ, ప్రొఫెసర్ డి సూర్యప్రకాశరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజు 8, 9, 10, 11వ స్నాతకోత్సవాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా సంవత్సరాల్లో కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులందరికీ ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రదానం చేస్తామన్నారు. డిగ్రీలు అందుకునేందుకు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించి తెలుసుకోవాలని వీసీ సూచించారు.

విశాఖ-భోగాపురం మధ్య 4 థీమ్ టౌన్‌షిప్‌లు

... 5వ పేజీ తరువాయి

వస్తాయి. ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపడతారు.

5 లక్షల మందికి ఉపాధి లక్ష్యంగా...

ఈ నాలుగు థీమ్ బేస్ట్ టౌన్‌షిప్‌ల ద్వారా ఐదు లక్షల నుంచి ఆరు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్‌లు తెలిపారు. ఈ ప్రాజెక్టులను పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో చేపడతామని, వీటికి డిజైన్లు తయారు చేయడానికి ఆర్కిటెక్ట్‌లను ఆహ్వానిస్తూ ప్రకటన కూడా జారీ చేశామన్నారు.

స్టాండింగ్ కమిటీలో ఒక స్థానం కోల్పోవడంపై లోకేశ్ సీరియస్

... 5వ పేజీ తరువాయి

మేయర్, ఇద్దరు ఎమ్మెల్యేలు చూస్తున్నారని తాము కొంత నిర్లిప్తతతో ఉన్నాం తప్ప మరొకటి కాదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

జీవీఎంసీలో కార్పొరేటర్లు అసంతృప్తిగా ఉండడానికి నగరంలో పార్టీ కీలక నేతలు కారణమని మరో నేత వ్యాఖ్యానించారు. వైసీపీ నుంచి కూటమి పార్టీల్లోకి వచ్చిన కార్పొరేటర్లను కనీసం పట్టించుకోకపోవడంతో వారిలో కొందరు ఈ ఎన్నికల్లో వ్యతిరేకంగా పనిచేశారని అనుమానం వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఒకరిద్దరు ఎమ్మెల్యేల ప్రవర్తన ఇందుకు కారణమనే వాదన ఉందని వివరించారు. ఇటీవల కార్పొరేటర్లు సూచించిన పనులను జీవీఎంసీ అధికారులు మంజూరుచేస్తే ఒక ప్రజా ప్రతినిధి అభ్యంతరం వ్యక్తం చేయడంపై కొందరు కార్పొరేటర్లు అసంతృప్తితో ఉన్నారని, బహుశా ఇది కూడా ఓటమికి కారణం కావచ్చునని పేర్కొన్నారు. చివరగా లోకేశ్ మాట్లాడుతూ ఓటమికి గల కారణాలు విశ్లేషిస్తూ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో నివేదిక తయారుచేసి లోకేశ్‌తోపాటు సీఎంకు పంపాలని నిర్ణయించారు. బహుశా ఒకటి, రెండు రోజుల్లో నివేదిక పంపనున్నారు.

సంక్షేమ హాస్టళ్లకు ర్యాంకులు

... 5వ పేజీ తరువాయి

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహణకు నాలుగు, ఆరోగ్య పరీక్షల నిర్వహణకు నాలుగు, పీ4 ప్రోగ్రామ్‌లో భాగంగా స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాల నిర్వహణ, వనరుల సమీకరణకు మరో నాలుగు మార్కులు, క్రమశిక్షణ, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినందుకు ఆరు, టెక్నాలజీ అప్‌గ్రేడేషన్, ఇన్నోవేషన్‌కు నాలుగు, హాస్టళ్లపై పత్రికల్లో వచ్చే కథనాలకు అధికారుల వివరణకు రెండు మార్కులను కేటాయించారు. ఆరు అంశాల్లో సాధించిన మార్కులను బట్టి హాస్టళ్లకు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు ప్రకటించనున్నారు.

వందలాది మంది విద్యార్థులు

జిల్లాలోని బీసీ, సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన వసతి గృహాల్లో వందలాది మంది విద్యార్థులు ఉన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 23 హాస్టళ్లు ఉన్నాయి. ఇందులో ఎనిమిది ప్రీ మెట్రిక్, మరో 15 పోస్టు మెట్రిక్ హాస్టళ్లు. వీటిలో 1,720 సీట్లు ఉండగా, ప్రస్తుతం 1011 మంది విద్యార్థులు ఉన్నారు. మరో 509 ఖాళీలు ఉన్నాయి. డిగ్రీ ప్రవేశాలు పూర్తయ్యే నాటికి సీట్లన్నీ భర్తీ అవుతాయని అధికారులు చెబుతున్నారు. అలాగే బీసీ సంక్షేమ శాఖ పరిధిలో 12 ప్రీ మెట్రిక్, 16 పోస్టు మెట్రిక్ హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో 1,800 సీట్లు ఉండగా, ఇప్పటికే 1644 మంది విద్యార్థులు ఉన్నారు. మరో 156 మాత్రమే ఖాళీ ఉన్నాయి.

వసతి గృహాలకు వలంటీర్లు

ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు రాయడం, చదవడం, లెక్కలు చేయడం వంటివి నేర్పించేందుకు వలంటీర్లను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో ప్రీ మెట్రిక్ హాస్టల్‌కు ఒక్కో వలంటీర్‌ను నియమించ నున్నారు. రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనాన్ని చెల్లించనున్నారు.

పోటీతత్వంతో మెరుగైన ఫలితాలు

- కె.రామారావు, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్

వసతి గృహాల మధ్య పోటీని పెంచడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. యూనివర్సిటీలు, కాలేజీలకు ఇస్తున్న మాదిరిగానే వసతి గృహాలకు ర్యాంకులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది మెరుగైన ఫలితాల సాధనకు దోహదం చేస్తుంది. ఇది హాస్టల్‌కు ర్యాంకు అనడం కంటే వార్డెన్‌కు ఇచ్చే ర్యాంకుగా భావించాల్సి ఉంటుంది. వార్డెన్లు అంకితభావంతో పనిచేసి మంచి ఫలితాలను సాధించి పేరు పొందేందుకు ఇది ఉపకరిస్తుంది.

అణ్వాయుధాల నిర్మూలనపై సదస్సు రేపు

డాబాగార్డెన్స్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : అణ్వాయుధాల (అణుబాంబు) నిర్మూలనపై ఈనెల 10న ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌బీ కళాశాలలో సదస్సు నిర్వహించనున్నట్టు ఛైర్మన్ నరవ ప్రకాశరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెండో ప్రపంచ యుద్ధం లో హిరోషియా, నాగసాకి నగరాలపై అణుబాంబుల ప్రయోగం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారని, కొన్నేళ్ల పాటు ఆ రెండు నగరాలు కోలుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రపంచ శాంతిని కోరుతూ సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు.

పట్ట పగలు వెలుగుతున్న వీధి లైట్లు


సెబాస్టియన్ కాలనీలో పగలు వెలుగుతున్న లైట్లు

జ్ఞానాపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 41వ వార్డు పరిధిలోని జ్ఞానాపురం ప్రాంతంలో ఉన్న సెబాస్టియన్ కాలనీలో రాత్రి, పగలు తేడా లేకుండా వీధి లైట్లు వెలుగుతున్నాయి. ఒకవైపు విద్యుత్ ఆదా గురించి చెబుతున్న అధికారులే విద్యుత్ దుబారా అవుతున్నా.. పట్టించుకోవడం లేదు. వారం రోజులుగా వీధి లైట్లు నిత్యం వెలుగుతూనే ఉన్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

'శ్రమించేవారికే ఫలితం అందాలి'

సీతంపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : శ్రమించే వారికే ఫలితం అందాలని, శ్రమించని వారికి ఆ హక్కు లేదని జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షుడు వి. బ్రహ్మారెడ్డి అన్నారు. సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రజల న్యాయం ఐక్యత కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ద్వారకానగర్‌లో ఉన్న పౌర గ్రంథాలయంలో జన విజ్ఞాన వేదిక, ఓపీఎసీ సంయుక్త ఆధ్వర్యంలో భావ తరంగం వైజాగ్ 2025 కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి కావలసిన న్యాయం ఐక్యత అన్న అంశంపై మాట్లాడారు. జనంలో విజ్ఞానాన్ని కలిగించడానికి జన విజ్ఞాన వేదిక ఏర్పాటు చేశామన్నారు. సైన్స్, రాజ్యాంగం ఆధారంగా జన విజ్ఞాన వేదిక పని చేస్తుందని చెప్పారు. సైన్స్‌ను వివిధ కళారూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం నాగార్జున యూనివర్శిటీ మాజీ వీసీ ఆచార్య వి. బాలమోహన్‌దాస్ గాంధేయవాదం, రాజకీయ ప్రాధాన్యత అన్న అంశంపై మాట్లాడారు. మహాత్మా గాంధీజీ భావాలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. గాంధీజీ మీద రెండు పుస్తకాలు రాశానని, 175 కథలు రాశానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓపీఎసీ వ్యవస్థాపకురాలు దండి ప్రియాంక, దామోదరం సంజీవయ్య యూనివర్శిటీ మాజీ వీసీ సత్యనారాయణ, ఆదికవి నన్నయ యూనివర్శిటీ మాజీ వీసీ జార్జి విక్టర్, కృష్ణాజీ, పృథ్వీరాజ్, విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం


రాము (ఫైల్‌ఫొటో)

ఆనందపురం,ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలోని గండిగుండం జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందినట్టు సీఐ చింతా వాసు నాయుడు తెలిపారు. గండిగుండం గ్రామానికి చెందిన మదపాడ రాము (60) జాతీయ రహదారి దాటుతుండగా పెందుర్తి నుంచి ఆనందపురం వైపు వచ్చిన గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొంది. రాము తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

వైసీపీ హయాంలో పంచాయతీలు నిర్వీర్యం

- 15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లింపు
- ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్


మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

డాబాగార్డెన్స్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా పంపిన నిధులను వైసీపీ ప్రభుత్వం సర్పంచుల ఖాతాల్లో జమ చేయకుండా సుమారు 8669 కోట్ల రూపాయలను దారి మళ్లించి పంచాయతీల వ్యవస్థను భ్రష్టు పట్టించిందని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడత నిధులు 1000 కోట్ల రూపాయలను సర్పంచుల ఖాతాలో జమ చేశారన్నారు. అలాగే 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా కేంద్రం పంపిన రూ. 991 కోట్లను కూడా సర్పంచుల ఖాతాలో జమ చేశారని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడత నిధులు రూ.1120 కోట్లు కూడా విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీముత్యాలరావు, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.వినోద్‌రాజు, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, ఉపాధ్యక్షుడు వానపల్లి ముత్యాలరావు, చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్కా ధనుంజయ యాదవ్ పాల్గొన్నారు.


కన్యకాపరమేశ్వరి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం


అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి మానవేంద్రనాథ్‌రాయ్

ఆలయాల్లో శ్రావణ సందడి


ధనలక్ష్మీదేవిగా ఉమాదేవి

మహారాణిపేట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లో ఉన్న వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణ మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తెల్లవారుజామున అమ్మవారి మూలవిరాట్‌కు 108 సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం 108 బంగారు పుష్పాలతో నివేదన చేసి, పట్టు వస్త్రాలతో అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు. ఆలయ ఆవరణలో 300 మంది మహిళలతో వరలక్ష్మీ పూజలు, సామూహిక లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆరిశెట్టి దివాకర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. కాగా గుజరాత్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షుడు దినకర్ స్వాగతం పలికారు. అర్చకులు జడ్జి పేరుతో పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ధనలక్ష్మీదేవిగా ఉమాదేవి అమ్మవారు

డాబాగార్డెన్స్ : శివరామకృష్ణ ఆలయంలో ఉమాదేవి అమ్మవారిని రూ. 50, రూ. 20 నోట్లతో ధనలక్ష్మీదేవిగా అలంకరించారు. తొలుత ఆలయ అర్చకుడు భార్గవ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు దీపారాధన చేసి సామూహిక లలిత సహస్రనామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాభాయి,సిబ్బంది మన్మథరెడ్డి, గోపి, ఎంవీ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా నిత్య కల్యాణం



సింహాచలం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు.

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ఉక్కుటౌన్‌షిప్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలను శనివారం నిర్వహించనున్నామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బయ్యే మలయ్య, అధ్యక్షుడు బి.తౌడన్న తెలిపారు. ఉక్కుక్లబ్ ఎంపీ హాల్‌లో సాయంత్రం ఆరు గంటల నుంచి వేడుకలు ప్రారంభం కానున్నాయని, ఈ వేడుకల్లో ఉక్కు సీఎండీ, డైరెక్టర్‌లు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారని తెలిపారు.

వృద్ధుడి నేత్ర దానం

పెందుర్తిరూరల్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గవర పాలెం కాలనీకి చెందిన కాళ్ల కన్నారావు (65) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం కేజీహెచ్‌లో మృతి చెందారు. మృత దేహాన్ని కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకురావడంతో సమాచారం అందుకున్న పెందుర్తి సాయి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకుడు దాడి శ్రీనివాసరావు కన్నారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నేత్ర దానం ఆవశ్యకత గురించి వివరించారు. నేత్ర దానం చేయడానికి వారు అంగీకరించడంతో ఎల్‌వీ. ప్రసాద్ ఐబ్యాంక్ అధికారులకు సమాచారం అందించి ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో కన్నారావు నేత్రాలను సేకరించి ఐబ్యాంక్‌కు తరలించారు. కన్నారావు కుటుంబ సభ్యులను గ్రామస్థులు అభినందించారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన కేటీబీ నూతన కార్యవర్గం

ఎస్.ఎ.డి.జంక్షన్, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 90వ వార్డు కాకానీనగర్ కాపుతెలగ బలిజ (కేటీబీ) అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా గంట్ల శ్రీనుబాబు, అధ్యక్ష కార్యదర్శులుగా బత్తుల చిరంజీవి, వి.భాస్కరరావు, వర్కింగ్ అధ్యక్షుడిగా విరోతి వెంకటేశ్, సంయుక్త కార్యదర్శిగా రాజ్‌కుమార్, కోశాధికారిగా జి.శ్రీనివాస్ కలిపి మొత్తంగా 27 మందితో కూడిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వరలక్ష్మి వ్రతం శుభదినాన్ని పురస్కరించుకుని ప్రమాణ స్వీకారం చేశారు.

నేడు ముత్యాలమ్మకు పౌర్ణమి పూజలు

» ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు

వేపగుంట, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వేపగుంట పరిసర ప్రాంతాల ఆరాధ్యదైవం ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని ఆలయ అర్చకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి జల, క్షీరాభిషేకాలు నిర్వహించనున్నామని తెలిపారు. శ్రావణపౌర్ణమిని పురస్కరిచుకుని ఉదయం 4:30 నుంచి 5:30 వరకు అభిషేకాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ పూజలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని వెల్లడించారు.

సినిమా గైడ్

- **సార్, మేడమ్** : లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **కింగ్డమ్** : జగదాంబ
- **సన్ ఆఫ్ సర్దార్** : రమాదేవి
- **మహావతార్ నరసింహ** : సంగం, కిన్నెర, వెంకటేశ్వర-1, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), మోహిని (గాజువాక), అరుణ (పెదగంట్యాడ)
- **హరిహర వీరమల్లు** : శారద, మెలోడి, శ్రీ వెంకటేశ్వర, శ్రీరామా, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీకాంతి, సౌజన్య, సుకన్య (గోపాలపట్నం), మౌర్య, నటరాజ్ (పెందుర్తి). మోహిని, మినీ మోహిని (గాజువాక), శ్రీకన్య, కన్య, హెవెన్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 21, టమాటా 46, వంకాయలు (తెలుపు)34, వంకాయలు (నలుపు) 36, బెండకాయలు 32, పచ్చిమిర్చి 60, కాకరకాయలు 28, బీరకాయలు 30, ఆనపకాయ 22, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 18, క్యారెట్ 32, దొండకాయలు 34, బంగాళ దుంపలు 19, అరటికాయ(పె)10, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 70, బరబాటి 22, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 60, బద్దచిక్కుడు 50, దోస కాయ లు 20, వెల్లుల్లి(పెద్దవి) 75, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 74, కీరదోస 32, కాప్సికమ్ 64, పొట్లకాయ (పెద్దది) 24, చేమదుంపలు 34, చిలగడదుంపలు 44, కంద 42, గోరుచిక్కుడు 38, కూరపెండలం 26, బ్రకోలి 45, పనసపొట్టు 160, కొండఉసిరి 100, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట)4, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట)4, మామిడికాయలు 80, బూడిదగుమ్మడికాయ20, కర్రపెండలం 24, మామిడి అల్లం 56, బొప్పాయి 36, జామకాయలు (కిలో) 80.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	500
విజయనగరం	504
శ్రీకాకుళం	504

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	85
లైవ్ ధర	105
విత్ స్కిన్	180
స్కిన్‌లెస్	190

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

పెందుర్తి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): శ్రావణ మూడో శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా చినముషిడివాడ సప్తగిరి నగర్‌లో కొలువైయున్న అలివేలు మంగాదేవి ఆలయంలో పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు మహిళలు సామూహిక కుంకమార్చన నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో స్టీల్‌ప్లాంట్ త్రిశక్తి ఆలయంలో అమ్మవార్లు

కూర్మన్నపాలెం, (ఆంధ్రజ్యోతి): వరలక్ష్మి వ్రతం, శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా జీవీఎంసీ 70, 86, 87, 88 వార్డుల్లోని అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 70వ వార్డులో కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. 86వ వార్డులో మాతృశ్రీనగర్‌లో వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. 87వ వార్డు గవర వీధిలో కనకదుర్గమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతాన్ని పురస్కనించుకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 88వ వార్డులో గ్రీన్‌సిటీలో శ్రీదేవి భూదేవి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సహస్ర కమలార్చనలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు

ఉక్కుటౌన్‌షిప్, (ఆంధ్రజ్యోతి): వరలక్ష్మి వ్రతం సందర్భంగా స్టీల్‌ప్లాంట్‌లోని త్రిశక్తి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామునే ఆలయంలో ఉన్న మహాదుర్గ, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్కాపురం, (ఆంధ్రజ్యోతి): వరలక్ష్మి వ్రతం సందర్భంగా పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న అమ్మవార్ల ఆలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు జరిగాయి. ఈ సంరద్భంగా వేకువజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతంలో ఏ ఇంట చూసినా పూజా కార్యక్రమాలే జరుగుతున్నాయి.

అగనంపూడి, (ఆంధ్రజ్యోతి): వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని స్థానిక ఆలయాల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ముఖ్యంగా అగనంపూడి దుర్గమాంబ అమ్మవారికి దర్శించుకునేందుకు భక్తులు బారులు దీరారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం స్థానిక బొర్రమాంబ పారాయణ సేవా సమితి మహిళలు ఆలయంలో లలితా పరాయణం, విష్ణుసహస్ర నామా పారాయణాన్ని నిర్వహించారు.



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు

గ్రామాల్లో వీధి కుక్కల స్వైరవిహారం

అగనంపూడి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 79, 85 వార్డుల్లో వీధి కుక్కలు సైర్వ విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ కనిపించిన వారిపై దాడులు చేస్తున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై ఎక్కువగా దాడిచేస్తున్నాయి. ఇటీవల ఫార్మాసిటీ పునరావాస కాలనీ పానకాలయ్యపేటకు చెందిన మూడేళ్ల చిన్నారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అలాగే అండమాన్ కొండయ్యవలసలో ఇద్దరిపై దాడిచేసి గాయపరిచాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. చీకటి పడితే ఇళ్ల నుంచి రావాలంటేనే భయంగా ఉన్నదని పలువురు వాపోతున్నారు. రహదారులపై వెళ్లే ద్విచక్రవాహదారులను వెంబడస్తూ భయపెడుతున్నాయి. అన్నపూర్ణానగర్, శనివాడ, పాతఅగనంపూడి, దానబోయినపాలెం, పెదమడక, పినమడక, కొండయ్యవలస, డొంకాడ, బీసీ కాలనీ, ఇ- మర్రిపాలెం, గొన్నవానిపాలెం, పరిసర ప్రాంతాల్లో వందల సంఖ్యలో తిరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటకికైన అధికారుల స్పందించి వీధి కుక్కల నుంచి తమకు విముక్తి కల్పించాలని కోరుతున్నారు.





గుంపులు గుంపులుగా తిరిగున్న వీధి కుక్కలు

మా ఇంటి దగ్గరే దాడి చేశాయి



మా ఇంటి దగ్గరే నాపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. వీధుల్లో కుక్కల గుంపులు విపరీతంగా పెరిగిపోయాయి. ఒంటరిగా కనిపిస్తే చాలు దాడి చేస్తున్నాయి. ఇంటి నుంచి బయటకు రావాలంటే భయమేస్తుంది. వీటి నియంత్రణకు జీవీఎంసీ చర్యలు తీసుకోవాలి

- పాలవలస సత్యవతి, (ఫార్మాసిటీ పునరావాస కాలనీ)

కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



వీధి కుక్కలు పెరిగిపోయాయి. గుంపులు, గుంపులుగా తిరుగుతూ దారిలో వచ్చే పోయే వారిపై విరుచుకుపడి దాడి చేస్తున్నాయి. జీవీఎంసీ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు. దీని కారణంగా వీధి కుక్కల బెడద ఇంకా ఎక్కువైంది. కుక్కలను నిర్మూలించేందుకు జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- దుల్ల చెల్లారావు, (ఇ- మర్రిపాలెం)

పాఠశాలలకు చేరిన పరీక్ష పుస్తకాలు

గాజువాక, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఇంతక ముందు రాష్ట్రంలో పరీక్షలు పేపర్‌లో రాసేవారు. కానీ కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జవాబు పేపర్ల స్థానంలో పుస్తకాలను పరిచయం చేసింది. ఇకపై పాఠశాలలో ఎటువంటి పరీక్షరాసినా ఈ పుస్తకాల్లోనే రాయాలి. ఈ క్రమంలో విశాఖ ఉమ్మడి జిల్లాలకు సంబంధించి 15, 20, 056 (అసెస్మెంట్ పుస్తకాలు) పుస్తకాలు అవసరం ఉంది. మూడు రోజుల క్రితమే మొత్తం పుస్తకాలను అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విశాఖ జిల్లాల్లోని అన్ని మండల విద్యాశాఖ కార్యాలయాలకు చేర్చారు. అక్కడ నుంచి సంబంధిత పాఠశాలకు ప్రధాన ఉపాధ్యాయులు ఆ పుస్తకాలను తమ పాఠశాలలకు చేర్చారు. సోమవారం నుంచి అసైన్మెంట్-1 పరీక్షలు జరగున్నాయి. ఈ పరీక్షలు పూర్తిగా పుస్తకాల్లోనే రాయనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖ జిల్లల ప్రభుత్వ పాఠ్యపుస్తకాల కేంద్రం మేనేజర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ జవాబు పుస్తకాలను సకాలంలో పంపిణీ చేశారు.



గాజువాక ప్రభుత్వ డిపోకు చేరిన పుస్తకాలు

స్మార్ట్ మీటర్లు వద్దంటూ సీఐటీయూ నిరసన



నిరసన చేస్తున్న గొడౌన్ కార్మికులు, సీఐటీయూ సభ్యులు

మల్కాపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఇంటికి స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వస్తే ఆ మీటర్లను పెట్టకుండా అడ్డుకోవాలని సీఐటీయూ మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి అన్నారు. డాక్‌యార్డు ఎదురుగా ఉన్న శరత్ సెటర్జీ గొడౌన్ కార్మికులతో మల్కాపురం సీఐటీయూ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు కరెంట్ బిల్లులు చెల్లిస్తే ఇప్పుడు అదనపు చార్జీలు వసూలు చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రూ అఫ్ సర్దుబాటు చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, గొడౌన్ కార్మికులు పాల్గొన్నారు.

తుంగభద్ర వారియర్స్ జెర్సీ ఆవిష్కరణ

విశాఖపట్నం ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్-4 కోసం తుంగభద్ర వారియర్స్ క్రికెట్ జట్టు కొత్త జెర్సీని శ్రీకాకుళం శాసన సభ్యుడు గోండు శంకరరావు ఆవిష్కరించారు. శుక్రవారం రామ్‌నగర్‌లోని హోటల్ గ్రీన్‌పార్కులో తుంగభద్ర క్రికెట్ టీమ్ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు జ్యోతి ప్రజ్వలన చేసి జెర్సీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్-4లో స్థానిక క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తు వారిలో ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వారియర్స్ యజమాని శేషకుమార్ సిదార్ధ మురకొండ కోచ్ ఏజీ ప్రదీప్ కెప్టెన్ మహీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు గౌరవం కల్పించడం కూటమి ధ్యేయం

» డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు



ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న డిప్యూటి మేయర్ దల్లి గోవిందరాజు

పెదగంట్యాడ, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి) : మహిళలకు సమాజంలో గౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు అన్నారు. నిర్వాసిత కాలనీల్లో కూటమి నాయకులు శుక్రవారం 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటిరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహిళలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రాయలసీమను ప్రత్యేక రాష్ట్రం చేయాలి

» రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ ప్రెసిడెంట్ డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యేక రాష్ట్రాన్ని 2029లోగా ప్రకటించాలని రాయలసీమ రాష్ట్ర సమితి పార్టీ ప్రెసిడెంట్ డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం నగరంలోని ఒక హోటల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ నుంచి ఎంతోమంది ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ ఆ ప్రాంతం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌తో ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ క్రమంలోనే విశాఖలో ఉన్న రాయలసీమ ప్రాంతానికి చెందిన ప్రముఖులను కలిసేందుకు వచ్చినట్టు వెల్లడించారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో రాజధాని పెట్టాల్సి ఉందని, కానీ...హైదరాబాద్‌ను చేశారన్నారు. మళ్లీ ఇప్పుడు అమరావతిని రాజధాని చేశారన్నారు. మరో నాలుగేళ్లలో రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా గానీ, కేంద్ర పాలిత ప్రాంతంగా గానీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అన్ని పార్టీల మద్దతును తాను కూడగట్టే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయకపోతే తాను ప్రాణత్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు.



మీడియాతో మాట్లాడుతున్న డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి

కృష్ణాష్టమి వేడుకలకు మేయర్‌కు ఆహ్వానం

వేపగుంట, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 98వ వార్డు పరిధి అప్పన్నపాలెం భరత్‌నగర్ సమీప శ్రీలక్ష్మీనరసింహనగర్‌లో గల శ్రీగోపీజనవల్లభస్వామి ఆలయంలో నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని మేయర్ పీలా శ్రీనివాసరావుకు ఆయన నివాసంలో నిర్వాహకులు అందజేశారు. ఈ నెల 16వ తేదీ ఉదయం స్వామివారికి క్షీరాభిషేకం, సహస్ర పుష్పార్చన, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, తదితరు పూజాది కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు మేయర్‌కు వివరించారు.



డ్రైడే -డ్రైడే కార్యక్రమంలో మాట్లాడుతున్న మలేరియా ఇన్‌స్పెక్టర్ రవికుమార్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

» మలేరియా ఇన్‌స్పెక్టర్ రవికుమార్

మల్కాపురం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులను నివారించవచ్చునని, ప్రతి ఒక్కరూ ఈ వ్యాధులు పట్ల అవగాహన కలిగి ఉండాలని 40, 58 నంచి 63 వార్డుల మలేరియా విభాగం ఇన్‌స్పెక్టర్ డి రవికుమార్, 62వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవరత్నాలు పేర్కొన్నారు . మల్కాపురంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా తదితర సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల నివారణకు కృషి చేస్తున్న అధికార యంత్రాంగానికి అందరూ సహకరించాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం 'డ్రైడే' పాటించాలని ఇంటి దగ్గర ఉన్న ట్యాంకులు, కుండీలను రెండు రోజులకు ఒక సారి శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా విభాగం సూపర్‌వైజర్లు, స్థానికులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అగనంపూడి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు పెదమడక, ఉక్కు నిర్వాసిత గ్రామాల ఆరాధ్య దైవం పైడిమాంబ అమ్మవారి ఆలయ 15వ వార్షికోత్సవాలకు సంబంధించి కరపత్రాలను ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 13న వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. వార్షికోత్సవాల్లో సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అమ్మవారి సారే ఊరేగింపు, భారీ అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



కార్పొరేటర్ వెంకటరమేశ్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

గోపాలపట్నం, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): కొత్తపాలెం గ్రామం నాగేంద్ర కాలనీలోని రాజయోగ మెడిటేషన్ సెంటర్‌లో 'బ్రహ్మకుమారీస్' రక్షాబంధన్ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్‌కు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన మెడిటేషన్ సెంటర్‌ను వెంకటరమేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు, స్థానిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేపగుంటలో దారి దోపిడీ

రూ. 50వేలను అపహరించుకుపోయిన గుర్తుతెలియని వ్యక్తులు



అప్పలనర్సయ్య కాలనీలో విచారణ చేస్తున్న పోలీసులు

పెందుర్తి, ఆగస్టు 8(ఆంధ్రజ్యోతి): వేపగుంట అప్పలనర్సయ్య కాలనీలో ఒంటరిగా వస్తున్న వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కాపుగాసి రూ.50వేల నగదును దోచుకున్నా సంఘటన జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... దయ్యాల శ్రీనివాస్(35) అనే వ్యక్తి నాయుడుతోటలోని ఓ పండ్ల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఎప్పటిలానే గురువారం రాత్రి పని పూర్తిచేసుకుని ఇంటికి వస్తుండగా గుర్తుతెలియాని వ్యక్తులు ఇతనిపై దాడిచేసి నగదును దోచుకున్నారు. ఈ క్రమంలో శ్రీనివాస్‌పై పిడిగుద్దులతో మూకుమ్మడిగా దాడి చేశారు. కొద్ది సేపటికి అతను తేరుకుని ఇంటికి చేరుకున్నాడు. వైద్యం నిమిత్తం శుక్రవారం కేజీహెచ్‌లో జాయిన్ అయ్యాడు. అనంతరం పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. క్రైమ్ ఎస్ఐ సూరిబాబు పర్యవేక్షణలో హెచ్‌సీ నాగరాజు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని, సమీపంలో గల సీసీ కెమేరాలు పరిశీలించి ఆధారాలు సేకరణ చేపట్టారు. ఈ దాడి గురించి స్థానికులను ఆరా తీస్తున్నామని పోలీసులు తెలిపారు. ఆధారాలు లభించిన అనంతరం దుండగులను పట్టుకుంటామన్నారు.

నేడు నీటి సరఫరాకు అంతరాయం

గాజువాక, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా జీవీఎంసీ 64, 65, 70, 71, 72, 73, 74, 76 వార్డులో శనివారం నీటి సరఫరాకు అంతరాయం కలనున్నదని జీవీఎంసీ నీటి విభాగ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ నిర్వహణ కారణంగా నీటి పంపులు శనివారం ఒక్క రోజు పనిచేయవని, ఈ విషయాన్ని గమనించి సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు.

స్టీల్‌ప్లాంటు మార్గంలో డ్రైవింగ్ శిక్షణ

» ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



ప్లాంట్ ప్రధాన రహదారిలో డ్రైవింగ్ శిక్షణ వాహనం

ఉక్కుటౌన్‌షిప్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్ మార్గాలు డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలుగా మారాయి. పారిశ్రామిక ప్రాంతంలో వివిధ చోట్ల నుంచి కారు డ్రైవింగ్ నిర్వాహకులు ఇక్కడకు వచ్చి పలువురికి డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. కొంతమందైతే 'కారు డ్రైవింగ్ శిక్షణ' అని తమ వాహనంపై బోర్డు పెట్టి మరీ శిక్షణ ఇస్తున్నారు. మరికొంతమంది మాత్రం ఎటువంటి బోర్డులు లేకుండానే సొంత వాహనాల్లోనే శిక్షణ ఇస్తున్నారు. స్టీల్ ప్లాంట్ మార్గంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇలాంటి డ్రైవింగ్ శిక్షణ వాహనాలు చాలా ఎక్కువగా ఉంటున్నాయి. డ్రైవింగ్ శిక్షణ వాహనాల వల్ల ఇప్పటికే పలువురు వాహనదారులు ప్రమాదాల బారినపడిన సంఘటనలు ఉన్నాయి. ఈ మార్గంలో డ్రైవింగ్ శిక్షణ వద్దని, దీనిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఉక్కు ఉద్యోగులు, కార్మికులు కోరుతున్నారు. అయితే వీటిపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు వెనకడుగు వేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రక్షానుబంధన్..



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమకు ప్రతిరూపం

- హాట్‌కేకుల్లా రాఖీలు, గిఫ్ట్ ఆర్టికల్స్ అమ్మకాలు
- రాఖీ కట్టడం, బహుమతులు ఇవ్వడమే కాకుండా ఎప్పుడూ ఒకరికొకరు అండగా ఉండాలి

నేడు రాఖీ పండుగ సందర్భంగా..

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

హిందూ ధర్మం చక్కని మార్గాన్ని చూపిస్తోంది. వేదాలలో వున్న సనాతన ధర్మాలను అవగాహన చేసుకుంటే నేటి సమాజంలో మనిషి మార్గానికి దిశానిర్దేశం అవగతమవుతోంది. ఇంటికి వచ్చి న ఆడపడుచును ఆదరించి పంపించాలనే హిందూ ధర్మానికి ప్రతీకగా రాఖీ (రక్షా బం ధన్) పండుగను చెప్పుకోవచ్చు. రక్షణ కోరిన మహిళకు రక్షాకవచంగా నిలుస్తానని సోదరుడు అభయమివ్వడమే రాఖీ పండుగ పరమార్థం. ఈ విధంగా రక్షాబంధనం సోదరభావాన్ని పంచుతోంది.

సోదరుని జీవితం తీపి మాదిరిగా ఎల్లప్పుడూ ఉండాలని.. తలపెట్టే ప్రతి కార్యం విజయవంతం కావాలని.. సకల సంపదలు చేకూరాలని ఆకాంక్షిస్తూ తోబుట్టువులు సోదరుడి చేతికి కట్టేదే రక్షా బంధనం. అన్నాచెల్లిళ్లు, అక్కాతమ్ముళ్ల బంధానికి ప్రతీకగా పిలిచే రాఖీ (రక్షా బంధన్) పండుగను ఏటా శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున జరుపుకోవడం ఆనవాయితీ. సోదర, సోదరీమణుల మధ్య అంతులేని ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా ఈ పండగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. సోదరుడు ఆరోగ్యంగా ఉండడంతోపాటు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, తమకు జీవితాంతం అండగా, రక్షణగా నిలవాలని కోరుకుంటూ అక్కాచెల్లిళ్లు ఈ రక్షా బంధనాన్ని కడుతుంటారు. శనివారం రక్షా బంధన్ సందర్భంగా ప్రత్యేక కథనం.

ఇదీ నేపథ్యం..

రక్షా బంధన్ వేడుకలను కొన్నేళ్ల నుంచి నిర్వహిస్తున్నారు. రాఖీ పండుగ నిర్వహణకు అనేక అంశాలను కారణాలుగా చెబుతారు... విభిన్నమైన కథనాలూ ప్రచారంలో ఉన్నాయి. వ్యాస భగవానుడు రచించిన విష్ణు పురాణం ప్రకారం రాఖీ పౌర్ణమిని 'బలేవ' అని పిలుస్తారు. బలిచక్రవర్తి మహా విష్ణువు భక్తుడు. బలిచక్రవర్తి తన అపారమైన భక్తితో విష్ణుమూర్తిని తన వద్దే ఉంచుకుంటాడు. విష్ణుమూర్తి లేని వైకుంఠం







వెలవెలబోతుండడంతో ఆలోచించిన శ్రీమహాలక్ష్మి రాఖీ పౌర్ణమి రోజున బలిచక్రవర్తికి రాఖీ కట్టింది. అప్పుడు లక్ష్మీదేవిని ఏమి బహుమతి కావాలో కోరుకోమని బలిచక్రవర్తి అడుగుతాడు. అప్పుడు లక్ష్మీదేవి తనతో పాటు వైకుంఠానికి విష్ణుమూర్తిని పంపించాలని కోరగా ఆయన వెంటనే అంగీకరించాడు. అప్పటినుంచే రాఖీ కట్టే సంప్రదాయం ప్రారంభమైందని చెబుతారు. అలాగే మహాభారతంలో ద్రౌపది వస్త్రాపహరణ సమయంలో శ్రీకృష్ణుడిని తలచుకుంటుంది. అప్పుడు కృష్ణుడు సాయంతో ద్రౌపది అవమాన భారం నుంచి తప్పించుకుంటుంది. అన్నాచెల్లెళ్ల బంధానికి గుర్తుగా శ్రీకృష్ణుడికి ద్రౌపది రాఖీ కట్టిందని చెబుతారు. వీటితోపాటు అనేక కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఇలా ఎన్ని కథనాలు ప్రచారంలో ఉన్నా సోదరీ, సోదరుని బంధానికి గుర్తుగా రాఖీని జరుపుకుంటున్నాం.

రాఖీ అంటే..

రాఖీ అంటే రక్షణ అని అర్థం. తమ సోదరులకు ఎలాంటి ఆపదలు, అవాంతరాలు రాకుండా జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కాంక్షిస్తూ ప్రతి ఆడపడుచు తన అన్నదమ్ములకు కట్టే రక్షను రాఖీగా చెబుతారు. తమ శ్రేయస్సును, అభ్యున్నతిని కోరుకునే అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ సందర్భంగా కానుకలు ఇచ్చి సంతోషంగా ఉండేలా చేయడం ఆనవాయితీగా వస్తోంది.

రక్ష బంధన్ సందడి..

రక్షా బంధన్ పండుగ నేపథ్యంలో వివిధ రకాల రాఖీల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గత వారం రోజుల నుంచి నగర పరిధిలోని అనేకచోట్ల భారీగా రాఖీల విక్రయ వ్యాపారం జరుగుతోంది. విభిన్నమైన రాఖీలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. వందలాది మంది వ్యాపారులు వివిధ ఆకృతులు, డిజైన్లతో కూడిన రాఖీలను విక్రయిస్తున్నారు. రూ.ఐదు నుంచి వందల రూపా యల ఖరీదు చేసే రాఖీలు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. రక్షా బంధన్‌ను పురస్కరించు కుని విభిన్నమైన గిఫ్ట్ అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. అనేకచోట్ల రక్షా బంధన్ స్పెషల్ గిఫ్టులు, ఫొటో ఫ్రేమ్స్, చాక్లెట్ బాక్సులు, నేమ్ బోర్డులు, ఇతర ఖరీదైన బహుమతులను అమ్ముతు న్నారు. శుక్రవారం ఎక్కడ చూసినా రాఖీలను కొను గోలు చేస్తూ మహిళలు, యువతులే కనిపించారు.

స్ఫూర్తిని ఇచ్చేలా ఉండాలి

రాఖీ పండగ రోజు చేతికి రాఖీ కట్టడమో, సోదరికి ఖరీదైన బహుమతిని ఇవ్వడమో రక్షా బంధన్ కాదు. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉండడమే అసలైన రాఖీ పండగ పరమార్థం. ఇద్దరిలో ఎవరు కష్టాల్లో ఉన్నా అండగా నిలవడమే అసలైన ఉద్దేశం. ఇలా కష్టాసుఖాల్లో తోడున్నప్పుడే ఈ పండుగకు అసలైన సార్థకత లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆర్థిక సంబంధాలను ఆధారంగా చేసుకుని బంధాలను కొనసాగిస్తున్న వారెందరో ఉన్నారు. నిజమైన బంధాలను నిలుపుకునేవాళ్లు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారు. అటువంటి ఆదర్శమైన సోదరీ, సోదరీమణులుగా నిలిచేందుకు ప్రతిఒక్కరూ ప్రయత్నించాలి. సోదరి కట్టే రాఖీ బంధనం ఎల్లవేళలా తాను అండగా ఉంటానని చెబుతోంది.. మరి అటువంటి అక్కాచెల్లెళ్లకు ఎంతమంది సోదరులు అండగా ఉంటున్నారన్నది కూడా ఎవరికి వాళ్లు ప్రశ్నించుకోవాలి.

పెద్దాస్పత్రి పరువు పాయె...

... 5వ పేజీ తరువాయి

అరెస్టు చేశారు. వీరంతా సృష్టి అక్రమ వ్యవహారంలో భాగస్వాములుగా ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. అయితే, వీరు 'సృష్టి' ఆస్పత్రిలో పనిచేస్తూ భాగస్వాములయ్యారా.? లేక కేజీహెచ్‌కు వచ్చిన రోగులను అక్కడకు తీసుకువెళ్లారా?...అనేది తెలియాల్సి ఉంది.

ప్రైవేటు సేవలో తరించడమే..

కేజీహెచ్‌లో పనిచేసే కొంతమంది వైద్యులకు పైసాయే పరమావధి. కేజీహెచ్‌లో ఉండాల్సిన సమయంలోనే చుట్టుపక్కల ఉన్న ప్రైవేటు ఆస్పత్రుల్లో, క్లినిక్‌లలో పనిచేస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరు వైద్యులు అడ్డంగా బుక్కైనట్టు చెబుతున్నారు. వీరితోపాటు ఎంతోమంది వైద్యులు సీనియర్ వైద్యులు ఓపీ, ఐపీ బాధ్యతలను జూనియర్ వైద్యులకు అప్పగించి ప్రైవేటు సేవలో తరిస్తున్నారు. ఇలా పనిచేయడంపై ఎప్పటినుంచో విమర్శలు ఉన్నా పట్టించుకున్నవారు లేరు. అటువంటి వైద్యులు గురించి ఉన్నతాధికారులకు తెలిసినా చర్యలు తీసుకునేందుకు సాహసించరు. అంతిమంగా పెద్దాస్పత్రికి వచ్చే నిరుపేద రోగులే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఆస్పత్రి పనివేళల్లో ప్రైవేటు సేవలకు వెళ్లకుండా ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, వాటిని అమలు చేయడంలో ఉన్నతాధికారులు విఫలమయ్యారు.

మెరుగైన సేవలకు వచ్చేయండి..

కేజీహెచ్‌లో ఏదైనా అనారోగ్య సమస్యతో వచ్చే రోగికి మెరుగైన వైద్యసేవలు అందించడం కంటే...ఇక్కడైతే ఇబ్బందే బయటకు వచ్చేయండి అని చెప్పే వైద్యుల సంఖ్య పెరుగుతోంది. ఈ తరహా రిఫర్ చేసే వైద్యులకు ఆస్పత్రిలో కొదువలేదు. ఏదైనా శస్త్ర చికిత్స చేయించుకునేందుకు కేజీహెచ్‌కు వచ్చిన రోగులకు ముప్పుతిప్పలు పెడుతుంటారు. పరీక్షలు, ఫలితాలు అని రోజుల తరబడి నిరీక్షించేలా చేస్తారు. ఇలా రోగి విసుగు చెందినప్పుడే సదరు వైద్యుడు, వైద్యుడికి సహాయకుడిగా ఉండే వ్యక్తి రోగి, వారి బంధువులతో చర్చలు జరుపుతారు. ఇక్కడైతే శస్త్ర చికిత్స చేయాలంటే ఇబ్బంది అవుతుందని, సార్ మరో ఆస్పత్రిలో పనిచేస్తారని, అక్కడకు వస్తే స్కీమ్‌లో కొంత, మీరు కొంత చెల్లిస్తే సరిపోతుందంటూ బయటకు తీసుకువెళుతుంటారు. ఇలా చేయడం ద్వారా సదరు వైద్యుడు ప్రైవేటు ఆస్పత్రిలో తనకు ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకుని, అదనపు పారితోషికాన్ని పొందుతుంటారు.

అతిగా మద్యం తాగడంతో వ్యక్తి మృతి

ఎంవీపీ కాలనీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : మద్యం అతిగా తాగడం వల్ల ఓ వ్యక్తి మృతి చెందాడు. మద్దిలపాలెంలో నివాసం ఉంటున్న నేరళ్ల గోపాల కృష్ణ (55) వారి బంధువుల శుభకార్యక్రమం నేపథ్యంలో అతిగా మద్యం సేవించాడు. మద్దిలపాలెం రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై మృతి చెంది ఉండడాన్ని చూసిన స్థానికులు 112 నెంబరుకు సమాచారం అందించారు. పోలీసులు ముందుగా గుర్తు తెలియని వ్యక్తిగా భావించి కేజీహెచ్‌కు తరలించారు. అనంతరం అతడి వివరాలు తెలియడంతో కుటుంబీకులకు సమాచారం అందించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎంవీపీ కాలనీ పోలీసులు తెలిపారు.

ఏపీఎల్ కోలాహలం



ఏపీఎల్ ప్రారంభోత్సవంగా సందర్భంగా ఏసీఏ-వీడీసీఏ మైదానంలో ఆకట్టుకున్న లేజర్ షో



స్టేడియంలో క్రీడాభిమానులు



అభిమానులకు వెంకటేశ్ అభివాదం



డ్యాన్స్ చేస్తున్న ప్రగ్యా జైస్వాల్

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్-4 టోర్నీ శుక్రవారం పీఎంపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ప్రారంభం కావడంతో కోలాహల వాతావరణం నెలకొంది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రముఖ సినీ నటుడు విక్టరీ వెంకటేశ్ హాజరు కావడంతో క్రీడాభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. వెంకటేశ్ స్టేడియంలో కలియతిరుగుతూ అభిమానులకు అభివాదం చేశారు. సినీ నటి ప్రగ్యా జైస్వాల్ డ్యాన్స్‌తో పాటు ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

-ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం

జపాన్ ప్రతినిధులతో ఏయూ వీసీ భేటీ

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా యూనివర్సిటీని జపాన్ దేశానికి చెందిన ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. వర్సిటీలోని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ హాల్‌లో ఏయూ వైస్ చాన్సలర్ జీపీ రాజశేఖర్‌తో జపాన్ ఆటోమెటిక్ మెషిన్ (జామ్)కో లిమిటెడ్‌కు చెందిన ప్రతినిధులు సమావేశమ య్యారు. ఈ సమావేశంలో వైరింగ్ తయారీలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, అధునాతన కనెక్టర్ తయారీ, సాంకేతికతలు, ఆల్ట్రాసోనిక్ మెటల్ వెల్డింగ్ జాయింట్ల కోసం నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతులు, మెషిన్ టూల్ డిజైన్ తయారీలో ఏఐ అప్లికేషన్లు వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకునేందుకు అనుగుణంగా చర్చించారు. సమావేశంలో ఏయూ అకడమిక్ డీన్ కె.శ్రీనివాసరావు, డీన్ ఔట్రీచ్ ప్రొఫెసర్ కె.రమాసుధతో పాటు జామ్ గ్రూప్ సీఈవో మసాఫుమి మిజునో, సీనియర్ గ్లోబల్ అడ్వైజర్ ట్రెవర్ బౌట్‌వుడ్, జనరల్ మేనేజర్ ఫాబియో ఎం నకానో, జామిండ్ టెక్నాలజీస్ ఇండియా డైరెక్టర్ సురేష్ కన్నన్, తదితరులు పాల్గొన్నారు.



పరస్పరం సహకరించుకుంటామన్న పత్రంతో ఏయూ వీసీ రాజశేఖర్, జపాన్ ప్రతినిధి

రేషన్ డిపోల్లో డీఎస్‌వో తనిఖీలు

విశాఖపట్నం, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని పలు రేషన్ డిపోల్లో జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వి.భాస్కర్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. పితానిదిబ్బ, దండు బజార్‌లోని రేషన్ డిపోల్లో తనిఖీలు నిర్వహించిన ఆయన అనేక అంశాలను పరిశీలించారు. పలువురు వినియోగదారులతో మాట్లాడి సరకుల నాణ్యత, కచ్చితంగా తూకం వేస్తున్నారా, లేదా అని ఆరా తీశారు. అలాగే డీలర్లు లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా ఉంటున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు.



డిపోలో తనిఖీలు నిర్వహిస్తున్న డీఎస్‌వో భాస్కర్

క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- విశాఖలో ముగిసిన రాష్ట్ర స్థాయి అండర్-19 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

పెదగంట్యాడ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 65వ వార్డు పరిధి వికాస్‌నగర్ రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్, శాప్ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన అండర్-19 బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకునేందుకు తగిన సాధన చేయాలన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ సీఈవో చుక్కా శ్రీనివాసరావు, కార్యదర్శి పల్లా శ్రీనివాసరావు, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, తదితరులు పాల్గొన్నారు. విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.



విజేతలతో పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

విజేతలు వీరే..

షటిల్ బ్యాడ్మింటన్ మిక్సిడ్ డబుల్స్‌లో ఎండీ కరమత్ (ప్రకాశం జిల్లా), డి.దీపిక (గుంటూరు) ప్రథమ స్థానంలో, టి.కౌశిక్ (కర్నూలు), డి.స్రవంతి (గుంటూరు) ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలికల సింగిల్స్‌లో ఎం.హాసనశ్రీ (కర్నూలు), ఎ.హారిక (విశాఖ) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. బాలుర సింగిల్స్‌లో విశాఖకు చెంది పి.బాల ప్రణయ్, ఎం.లక్ష్మీ వైశాక్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. అలాగే బాలికల డబుల్స్‌లో ఎం.హాసనశ్రీ (కర్నూలు), ఎ.హారిక (విశాఖ) ప్రథమ స్థానంలో, డి.దీపిక (గుంటూరు), డి.స్రవంతి (గుంటూరు) ద్వితీయ స్థానంలో, బాలుర డబుల్స్‌లో టి.చరణ్‌రామ్ (చిత్తూరు), వి.హరికృష్ణ (తూర్పుగోదావరి) ప్రథమ, పి.బాల ప్రణయ్ (విశాఖ), కె.మహీంద్ర (నెల్లూరు) ద్వితీయ స్థానాలను సాధించారు.

కనకదుర్గమ్మకు శత సహస్ర గాజుల అలంకరణ

పెందుర్తి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలోని ఎస్ఆర్ పురంలో గల కనకదుర్గమ్మ ఆలయంలోని అమ్మవారిని శత సహస్ర (పది వేల) గాజులతో శోభాయమానంగా అలంకరించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కాయితి ఎర్రిబాబు ఆధ్వర్యంలో కనకదురమ్మకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.



గాజుల అలంకరణలో కనకదుర్గమ్మ

11 నుంచి సీజీఆర్‌ఎఫ్ క్యాంపు కోర్టులు

- విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అవకాశం
- సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ బి.సత్యనారాయణ

సీతమ్మధార, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, అనకాపల్లి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏఎస్ఆర్ పాడేరు సర్కిళ్ల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 11 నుంచి క్యాంపు కోర్టులు నిర్వహించనున్నట్టు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్‌ఎఫ్) చైర్‌పర్సన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న పలాస డివిజన్ కాశీబుగ్గ సెక్షన్, 13న నర్సీపట్నం డివిజన్ కోటవురట్ల సెక్షన్, 21న అమలాపురం డివిజన్ మలికిపురం సెక్షన్, 22న భీమవరం డివిజన్ ఉండి సెక్షన్, 29న రంపచోడవరం డివిజన్‌లో రాజవొమ్మంగి సెక్షన్ కార్యాలయాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ జరిగే క్యాంపు కోర్టులో వినియోగదారుల తమ ఫిర్యాదులను నేరుగా సీజీఆర్‌ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చన్నారు. అలాగే విశాఖపట్నం సీతమ్మధారలోని ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సీజీఆర్‌ఎఫ్ కార్యాలయానికి కూడా నేరుగా లేదా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల నుంచి వచ్చిన కేసుల వివరాలను పరిశీలించి, విచారణ నిర్వహించి తగిన న్యాయం చేస్తామన్నారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1012ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ సదస్సులో చైర్ పర్సన్ బి.సత్యనారాయణతో పాటు సీజీఆర్‌ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.రాజబాబు, ఎస్.సుబ్బారావు, ఎన్.మురళీకృష్ణ పాల్గొంటారని తెలిపారు.



సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ బి.సత్యనారాయణ